RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 24 అక్టోబర్ 2025 శుక్రవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:121

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత..



స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రస్తుతం అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తి వేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడానికి వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం -2018 లోని సెక్షన్ 21(3) ని తొలగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానించింది.

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభం నాటికి పూర్తి చేయాలని నిర్దేశించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3.5 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలను ఫ్లోరైడ్ రహిత ప్రాంతాలుగా చేయడానికి సంకల్పించిన ఈ ప్రాజెక్టు 44 కిలోమీటర్ల సొరంగంలో ఇప్పటికే దాదాపు 35 కి.మీ పూర్తయింది.

మిగిలిన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. ఇప్పటివరకు పనులు చేపట్టిన ఏజెన్సీ ద్వారానే పూర్తి చేయించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం అదనంగా ఆర్థిక భారం లేకుండా ప్రాజెక్టు పూర్తి చేయాలి. టన్నెల్ బోరింగ్ మిషన్ ద్వారా కాకుండా అత్యాధునిక డ్రిల్లింగ్ పద్ధతిలో ప్రాజెక్టును పూర్తి చేయడానికి మంత్రిమండలి ఆమోదించింది.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేన్లు కల్పించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేసిందని మంత్రిమండలి అభిప్రాయపడుతూ, ఈ అంశంపై హైకోర్టు తీర్పును అనుసరించి తదుపరి నిర్ణయం తీసుకోవాలని మంత్రిమండలి భావించింది.

వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో ముఖ్యంగా ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్, వరంగల్‌లలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధ ప్రాతిపదికన వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించింది.

రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రివర్గం సూత్రప్రాయంగా ఆమోదముద్ర వేసింది. అలాగే రామగుండంలో 52 ఏళ్ల కిందటి థర్మల్ స్టేషన్ (ఆర్టీఎస్ బి 62.5 మెగావాట్ల యూనిట్) కాలపరిమితి ముగిసినందున దానికి తొలగించడానికి ఆమోదించింది.

రాబోవు పదేళ్లకు విద్యుత్ అవసరాలు, డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళికను తయారు చేయాలని విద్యుత్ శాఖను మంత్రిమండలి ఆదేశించినట్లు మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియా సమావేశంలో వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీ కోసం గట్టి ప్రయత్నం చేయాలి : కేసీఆర్





జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు.

## రాష్ట్రాన్ని గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
## త్వరలో నూతన లైఫ్ సైన్సెస్ పాలసీ: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ అక్టోబర్ 23 ప్రజాబలం ప్రతినిధి రాష్ట్రాన్ని గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో నూతన లైఫ్ సైన్సెస్ పాలసీ తీసుకురాబోతున్నామని అన్నారు. శ్రీధర్ బాబు ఆస్ట్రేలియా పర్యటన కొనసాగుతుంది. మెల్ బోర్న్ లో ఆస్ బయోటెక్ సదస్సులో శ్రీధర్ బాబు పాల్గొన్నారు. లైఫ్ సైన్సె స్ లో రాష్ట్రం సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళికను రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం అని ఏడాదిన్నరలో రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని తెలియజేశారు. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ లో భారత్ నుంచి హైదరాబాద్ కే స్థానం దక్కిందని కొనియాడారు. బయో డిజిటల్ కు కావాల్సినట్లు యువతను తీర్చిదిద్దుతున్నామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.



నిజామాబాద్‌లో ఇటీవల హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, జరిగిన ఘటన దురదృష్టకరమని మీకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

## కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు
## నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి హైదరాబాద్ :- నీళ్లు..నిధులు.. నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్‌లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే , ఉద్యోగాల నియామక ప్రక్రియలలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్ధ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు.

ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందువల్లే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీవోల నియామకం, హౌసింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు.

కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్ధత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నడుస్తున్నది రేవంత్ రెడ్డి సర్కారు కాదు.. రేవంతుద్దీన్ సర్కారు

### తెలంగాణలో గోవధ నిషేధ చట్టం తీసుకురావాలి.
### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్



హైదరాబాద్ అక్టోబర్ 23 ప్రజాబలం ప్రతినిధి తెలంగాణలో నడుస్తున్నది రేవంత్ రెడ్డి సర్కారు కాదు.. రేవంతుద్దీన్ సర్కారని గోవులను రక్షిస్తున్న ప్రశాంత్ సింగ్ పై అభాండాలు వేస్తారా? బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చెసారు.గోవులను కాపాడుతున్న ప్రశాంత్ పై హత్యాయత్నం చేసినవారిని కాపాడే ప్రయత్నమే ఇది..!!ప్రశాంత్ (సోనూ సింగ్) పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం.గోవుల రక్షణకు కొత్త పాలసీ తెస్తామని.. ఇప్పుడు గోవులను కోసేవాళ్లకు గన్ లైసెన్సులు ఇస్తున్నారా?అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నడుస్తోందా?తక్షణమే బాధ్యులైన ఎంఐఎం గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణలో గోవధ నిషేధ చట్టం తీసుకురావాలి. డిమాండ్ చేసారు.తెలంగాణలో నడుస్తున్నది రేవంత్ రెడ్డి సర్కారు కాదు.. రేవంతుద్దీన్ సర్కారు. ఎంఐఎం గూండాలను కాపాడటానికే రేవంత్ సర్కారు ఉందా..? నిన్న గోరక్షకుడు ప్రశాంత్ (సోనూసింగ్)పై ఆవుల అక్రమ రవాణా మాఫియా కాల్పులు జరిపితే, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం గోరక్షకుడిపై అభాండాలు మోపి తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు.గోరక్షకుడు సోనూ సింగ్ పై కాల్పుల ఘటన నేపథ్యంలో రాష్ట్ర డీజీపీకి మెమోరాండం అందించేందుకు బయల్దేరిన క్రమంలో, నాతో పాటు సుమారు 100 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కి తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.గోవులను తరలిస్తుండగా ఘట్కేసర్ వద్ద అడ్డుకోవడంతో, ఎంఐఎం కు చెందిన గూండాలు జరిపిన కాల్పుల్లో సోనూ సింగ్ తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే సోనూ సింగ్ పై లేనిపోని అభాండాలతో, కేసు సెటిల్‌మెంట్ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నాడంటూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య చికిత్స పొందుతున్న బాధితుడిపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణం. అదే విధంగా, ఈ ఘటనపై మేం డీజీపీతో మాట్లాడటానికి వెళ్తుంటే అరెస్ట్ చేయడం దుర్మార్గం.తెలంగాణ రాష్ట్రంలో గోశాలల ఏర్పాటు, నిర్వహణ, గోవుల సంరక్షణ కోసం కొత్తగా పాలసీ తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు గోవులను కోసేవాళ్లకు గన్ లైసెన్సులు ఇస్తోందా..? అసలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ నడుస్తోందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయన్నారు..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, గోవులను తరలించే గుండాలను, మాఫియా రెచ్చిపోతోంది. గోరక్షకులపై అనేక దాడులు పెరిగాయి. దానికి పరాకాష్ట.. ఓల్డ్ సిటీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంత్ (సోనూ సింగ్) ను కాల్చి చంపే ప్రయత్నం చేయడమే. అంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎటు వైపు ఆలోచిస్తున్నదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు..

ఈ ఘటనకు సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి.ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

తెలంగాణలో ప్రభుత్వం గోవధ నిషేధ చట్టం తీసుకురావాలి. లేనిపక్షంలో, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజాబలం

## 24 అక్టోబర్ 2025 శుక్రవారం


## ఆసక్తికరంగా మారుతున్న బీహార్ పాలిట్రిక్స్

రాజకీయాలు ఎప్పుడు ఎలా మారతాయో తెలియదు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే నానుడి దశాబ్దాలుగా విం టూనే ఉన్నాం. భారత రాజకీయాల్లో అనే క మార్లు ఇది రుజువైంది. రెండు పార్టీల మధ్య పొత్తు కానీ, పలు పార్టీలు కలిసి కూ టమి ఏర్పాటు చేయడం, రాజకీయ అవసరాల కోసం రాత్రికి రాత్రి నాయకులు కండువాలు మార్చడం పరిపాటైపోయిం ది. ఇక్కడ స్నేహం, మోజు లాంటివి ఉండ వు.జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో ఫిరాయింపుల సునామీ వేగంగానే సంభవిస్తుం టాయి. ఈ మార్పుల గురించి ప్రజలు పట్టించుకోవడం మర్చిపోయారు. అయితే ఇప్పుడు బీహార్ ఎన్నికల దృష్ట్యా దేశం చూపు మొత్తం అటు వైపే మళ్లింది. ఈ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష కూటములకు కీలకంగా మారాయి. బీహార్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎం ఎం, ఇతర పార్టీలతో కలిసి 'మహాఘట్ బంధన్' కూటమిగా ఏర్పడింది.ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని కృతనిశ్చయంతో ఈ కూటమి పావులు కదుపు తుంది. మరోవైపు అధికార ఎన్డీఏ కూట మి సీట్ల పంపకంలో చాణక్యత ప్రదర్శించింది. ప్రతిపక్ష మహాఘట్ బంధన్ కూట మికి సీట్ల పంపకంలో తేడాలు వచ్చి ఊ హించని విధంగా బీహార్ ఎన్నికల్లో కొత్త పంచాయతీ తెరపైకి వచ్చింది.ఏకంగా మ హా కూటమి నుంచి జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వైదొలిగిందనే ప్రచా రం జోరుగా జరుగుతుంది. ఇదే జరిగితే అధికార కూటమికి కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. ఇక జేఎంఎం పార్టీ బీహార్‌లో ఆరు అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు స్పష్టం చేసింది. ఒకవేళ కూటమి నుంచి బయటకు వచ్చినా, 2025 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహా కూటమితో జేఎంఎం తెగతెంపులు చేసుకున్నా ఒక ముఖ్యమైన పరిణామంగా మా రబోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.బీహార్‌లో ఇప్పటికే ఎన్నికల వాతావరణం వేడెక్కింది. తాజాగా మహాకూట మిలో సీట్ల పంపకాల అంశం మరింత వేడిని పెంచింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రోజురోజుకు పరిణామాలు మారు తూ వస్తున్నాయి. ఇప్పటికే మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు వేసిన ఎన్డీయే ఎన్నికల ప్రచారంలో దూ సుకుపోతుంది. కానీ మహాఘట్ బంధన్‌లో మాత్రం సీట్ల పంచాయతీ నేటికి తెగ లేదు. ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం సీట్ల విషయంలో విభేదాలు తలెత్తడంతో కూటమిలో అసహజ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్‌కు కేటాయించిన కొన్ని స్థానాల్లో ఆర్జేడీ నాయకులు తమ అభ్యర్థులను నిలబెట్టడం తీవ్ర అసహనానికి దారితీసింది. ముఖ్యంగా బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ రామ్ కుటుంబ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి నా మినేషన్ దాఖలు చేయడం ఉద్రిక్తతను పెంచింది. ఇదే సమయంలో, జార్ఖండ్ ముక్తి మోర్చా కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. కూటమిలో తగిన సీట్లు దక్కకపోవడంతో బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా బరి లోకి దిగుతామని ఆ పార్టీ ప్రకటించింది.నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను దింపనున్నట్లు జేఎంఎం నేతలు వెల్లడించారు. కానీ తెల్లారే సరికి జేఎంఎం పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యపరిచింది. ఎన్నికల సమయంలో పాత పొత్తుల భగ్నం, కొత్త పొత్తులు ఏర్పడడం షరామామూలే. 'మహాఘట్ బంధన్' కూటమిలో సీట్ల పంచాయతీ చర్చలు ఇం కా స్పష్టతకు రాకపోవడంతో, ఆర్జేడీ??కాంగ్రెస్ మధ్య అవిశ్వాస వాతావరణం ఏర్ప డుతుంది. ఈ విభేదాలు పరిష్కారం కాకపోతే, రాబోయే ఎన్నికల్లో మహా కూటమి ప్రభావం తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.బీహార్ రాజకీయ రంగంలో వంశపారంపర్య పార్టీల ఆధిపత్యం కొనసాగు తోంది. ఎన్నికల సమయంలో వారసత్వ రాజకీయాలను ప్రచారాస్త్రంగా మార్చుకుని ప్రత్యర్థులపై విరుచుకుపడడం చూ స్తుంటాం. కానీ బీహార్‌లో మాత్రం అలాం టి దాడికి తావులేదు. అన్ని రాజకీయ పా ర్టీలు ఇలాంటి వారసత్వ రాజకీయాలు పు ణికి పుచ్చుకున్నవే. అధికార బీజేపీ, జేడీ యూ మొదలుకొని ఆర్జేడీ సహా అన్ని పార్టీలది అదే తీరు.అభ్యర్థుల్లో గణనీయమైన సంఖ్యలో స్థిరపడిన రాజకీయ నా యకుల కుమారులు, కుమార్తెలు, భార్య లు, దగ్గరి బంధువులు ఎక్కువగా ఉన్నా రు. రాఘోపూర్ నుంచి ఆర్జేడీకి చెందిన తేజస్వి యాదవ్ (లాలూ వారసుడు), తా రాపూర్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్‌పూర్ నుంచి ఆర్జేడీకి చెందిన ఒసామా షాహాబ్ (దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) ఉన్నా రు.ఈ అసెంబ్లీ ఎన్నికల సమరానికి 'సై' అంటున్నారు. పార్టీల్లో వారసుల తీరును చూస్తుంటే సైద్ధాంతిక నిబద్ధత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలను వా రు పెద్దగా పట్టించుకోవడం లేదనే విష యం స్పష్టంగా తెలుస్తోంది. ఎన్డీఏ కూట మి చాప కింద నీరులా ప్రచారంలో దూ సుకుపోతున్నది.నితీశ్ ఆశలు అన్నీ కూడా జేఎంఎం కలయిక బెడిసికొట్టి కలిసి వస్తుందనే ఆశాభావంతో ఎదురు చూస్తున్నది. అయితే బీహార్ ఎన్నికల్లో మహా కూ టమి నుంచి జేఎంఎం పార్టీ బయటికి వచ్చినట్లు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రంలో విద్యకు సరైన ప్రాధాన్యం కల్పించక పోవ డం వల్లనే సామాజిక స్పృహ లేక ఈ పరిస్థితి తలెత్తిందని అభిప్రాయపడ్డారు.లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి నేతృత్వంలోని ఆర్జేడీ దుష్పరిపాలన తర్వా త రాష్ట్రం ఎదుర్కొన్న గందరగోళం నుంచి బీహార్‌ను బయటకు తీసుకురావడంలో ప్రస్తుత సీఎం నితీశ్ కుమార్ విఫలమయ్యారు. బీహార్ ఆర్థిక వ్యవస్థ స్తబ్దంగా ఉందని, క్షీణించిందని ఆర్థికవేత్తలు వాదిస్తున్నారు. బీహార్ ఎన్ఎస్‌డీపీ ఇప్పటికీ జాతీయ సగటులో మూడింట ఒక వంతు పడిపోయింది.నితీశ్ కుమార్ ప్రభుత్వం 12 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని ప్రకటించినప్పటికీ 2023లో పట్టణ ప్రాం తాల్లో రాష్ట్ర నిరుద్యోగిత రేటు 10.2 శాతం గా ఉంటే.. గ్రామీణ నిరుద్యోగం దాదాపు 7.8 శాతంగా ఉంది. ఇది జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను మెరుగుపరచడంలో, ఉద్యోగాలను సృష్టించడంలో, పెట్టుబడులను తీసుకురావడంలో బీహార్‌లో కుంటుపడుతున్న పేద రికాన్ని అంతం చేయడంలో ఆయన పూర్తి గా విఫలమయ్యారు.పాలనలో బీహారీలు రాష్ట్రంలో జీవనాధార రాబడిని ఇచ్చే వ్య వసాయానికి తిరిగి వెళ్లారు. లక్షలాది మం ది కార్మికులు వివిధ రాష్ట్రాల్లో వలసలు వెళ్లి పొట్ట గడుపుకుంటున్నారు. పారిశ్రామిక అభివృద్ధి నితీష్ కుమార్ అతిపెద్ద వైఫల్యాల్లో ఒకటి. అనేక పెట్టుబడి శిఖరా గ్ర సమావేశాలు, విధాన సవరణలు ఉన్నప్పటికీ, బీహార్ పారిశ్రామికంగా వెనుకబ డిన రాష్ట్రంగా మిగిలిపోయింది.'బీహార్‌లో గ్రామీణ జనాభా విద్యా స్థాయి చా లా తక్కువ, జనాభాలో 14.71 శాతం మం ది మాత్రమే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. అందుకే రాజకీయంగా అవగా హన లేమి బీహార్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార యాత్ర' లో బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల కమిషన్ కలిసి ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని ఆధారాలతో బయటపెట్టారు. మరోవైపు ఆర్జేడీ 143 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూ సుకుపోతుంది.కాంగ్రెస్ 55 సీట్లతో సర్దుకొని మిగతా సీట్లు మిత్రులకు కేటాయిం చడం జరిగింది. కానీ కొన్ని సీట్లలో స్నేహపూర్వక పోటీ మళ్లీ అధికార పార్టీకి ఎక్కడ కలిసి వస్తుందోనని కాంగ్రెస్ జాగ్రత్త వహిస్తుంది. కాగా ప్రస్తుత సీఎం నితీశ్ కుమా ర్‌కు ఈ ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఉండే అవకాశం ఉందని ప్రీ పోల్ సర్వేలు పేర్కొంటు న్నాయి.బీహార్ ఫలితాలు కాంగ్రెస్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే, ఇండియా కూ టముల మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతోంది. అదే సమయంలో ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' పార్టీ ఈ రెండు కూ టములకు పోటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. జేడీయూ ఓటు బ్యాంకు చీల్చే ప్రయత్నం జరుగుతుంది. ఈ నేప థ్యంలో బీహార్ ఎన్నికల ఫలితాలు ఏ మ లుపు తిరుగుతాయనేది ఎవరూ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.

# ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

**MCC ఉల్లంఘనలపై బాధ్యులపై సత్వర చర్యలు తీసుకోవాలి**

**ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి**

**: ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్**

**MCC, MCMC, 24×7 కంట్రోల్ రూంల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన పరిశీలకులు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, అక్టోబర్ 23, 2025:జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కంట్రోల్ రూం కు వచ్చే ఎన్నికల ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనల పై వెంటనే స్పందిస్తూ....ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగేలా చూడాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల కేంద్రను గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ లు జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ ల నిర్వహణ, నమోదులను పరిశీలించారు.

కేంద్రాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎన్నికలకు సంబంధించి MCC , MCMC కంట్రోల్ రూంకు , సి %-% విజిల్, 24ఐ7 కంట్రోల్ రూం కు వచ్చే ఫిర్యాదులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కంట్రోల్ ఉల్లంఘనలపై వెంటనే స్పందిస్తూ క్షేత్రస్థాయి %టర్ ,ఒర్,జర్ ,జఙ్% బృందాలకు సమాచారం అందిస్తూ సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ పరిశీలకులకు తెలిపారు.

షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి ఇప్పటి వరకూ %జుఎఱ% నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2 కోట్ల 75 లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

ఇప్పటి వరకూ mcc ఉల్లంఘనలకు పాల్పడిన వ్యక్తులపై పదికి పైగా కేసులు నమోదు చేశామని తెలిపారు.

Mcc ఉల్లంఘనల పై బాధ్యులపై సత్వర చర్యలు తీసుకోవడంతో పాటుఎన్నికలలో అభ్యర్థులు చేసే ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలనీ పరిశీలకులు ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ అధికారులకు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక "స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా" జరిగేలా ఎన్నికల అధికారులు కలిసికట్టుగా పని చేయాలని సాధారణ పరిశీలకులు సూచించారు.

కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎన్నికల విభాగం అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎంసీసీ నోడల్ అధికారి నరసింహారెడ్డి, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ పి. వెంకటేశ్వర్ రెడ్డి , మీడియా నోడల్ అధికారి, మామిండ్ల దశరథం, కంట్రోల్ రూమ్ ఓఎస్డి అనురాధ ,తదితరులు ఉన్నారు.

## బియు,సియు,వివి ప్యాట్ ల అనుసంధాన ప్రక్రియ విధానం పరిశీలించిన పరిశీలకులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, అక్టోబర్ 23, 2025:జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గఉప ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ పన్వర్ హాల్ లో గురువారం ట్రైనింగ్, అవగాహన కోసం ఉద్దేశించిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ ల అనుసంధాన ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్, పోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠి, వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ లు పరిశీలించారు.

ట్రైనింగ్ పర్సన్స్ పరిశీల సమక్షంలో ఈవిఎంల అనుసంధాన ప్రక్రియ చేపట్టారు. ఉప ఎన్నిక లో ఎక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉంటే అనుసంధానం ఎలా చేస్తారు అంటూ ట్రైనింగ్ పర్సన్స్ ను పరిశీలకులు ప్రశ్నించారు. సిరీస్ విధానంలో అనుసంధానం చేస్తామని ట్రైనర్ లు తెలిపారు.

ఎన్నికల్లో అభ్యర్థులు ఎక్కువ బరిలో నిలిచే అవకాశం ఉన్నందున బియు,సియు,వివి ప్యాట్ ల అనుసంధానం జాగ్రత్తగా పోలింగ్ పర్సన్స్ చేపట్టేలా శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ట్రైనర్ లకు రంజిత్ కుమార్ సింగ్ చెప్పారు.

కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఈఈ ( ఎలక్షన్) మురళి పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఈవీఎంలకు ఫస్ట్ లెవెల్ చెకింగ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, అక్టోబర్ 23, 2025:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో వినియోగించబోయే ఏలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (EVMs) కు గురువారం చాదర ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ లో ఫస్ట్ లెవెల్ చెకింగ్‌చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ లు పర్యవేక్షించారు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోఈవిఎం లకు మొదటి దశ పరీక్షలు నిర్వహించారు.

## దేవాలయాల ఆస్తులను కాపాడాలని వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజక వర్గం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో గోషామహల్ నియోజక వర్గం లో దేవాదాయ శాఖ దేవాలయాల ఆస్తులను కాపాడాలని వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోవు రోజులలో జేఏసీ ని బలోపేతం చేసి అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా ఉపయోగర్థం ఉపయోగించాలని శంకర్‌బాగ్ తుల్జాభవాని గుడి ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం ను అడ్డుకుని ఆ ప్రాంతంలో కమ్యూనిటీహల్ నిర్మాణం చేయాలి ప్రభుత్వానికి విన్నవించుకున్న ఆనంద్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు ,మహేందర్ బిఆర్ఎస్ సీనీయర్ నాయకులు ,చేతనే యూత్ కాంగ్రెస్ నాయకులు ,జై శంకర్ కాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## ఆ గోమాతను రక్షించడం ప్రతి హిందువు కర్తవ్యం, సనాతన ధర్మంలోని పవిత్ర భాగం

**ధర్మాన్ని కాపాడే గోరక్షకులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరం**

**గోరక్షకుడు సోను సింగ్ పై జరిగిన కాల్పులను తీవ్రంగా ఖండించిన బూర నర్సయ్య గౌడ్**



**హైదరాబాద్ అక్టోబర్ 23 ప్రజాబలం ప్రతినిది** ఆ గోమాతను రక్షించడం ప్రతి హిందువు కర్తవ్యమని, సనాతన ధర్మంలోని పవిత్ర భాగమని ధర్మాన్ని కాపాడే గోరక్షకులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని గోరక్షకుడు సోను సింగ్ పై జరిగిన కాల్పులను మాజీ ఎంపీ, బీజేపీ ఉపాధ్యక్షుడు బూర నర్సయ్య గౌడ్ తీవ్రంగా ఖండించారు. యశోద ఆసుపత్రిలో గాయపడిన గోరక్షకుడు సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలిస్తుండగా ఘట్కేసర్ వద్ద అడ్డుకోవడానికి ప్రయత్నించిన గోరక్షకుడు సోను సింగ్ అలియాస్ ప్రశాంత్ పై జరిగిన కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను.ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తి తుపాకీతో కాల్పులు జరపడంతో సోను సింగ్ తీవ్రంగా గాయపడి ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు..తుపాకీ గుండుతో ఆయనకు ఊపిరితిత్తులు, లివర్, కండరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఆపరేషన్ చేసిన యశోద సర్జికల్ టీం బుల్లెట్‌ను విజయవంతంగా తొలగించింది, కానీ నేను ఒక డాక్టర్ గా నా సహచర వైద్యులతో మాట్లాడి చూసిన తర్వాత పేషెంట్ పరిస్థితి ఇంకా క్రిటికల్‌గా ఉంది.మరుసటి 72 గంటలు అత్యంత కీలకం. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చాను.మన దేశంలో గోమాత పూజనీయురాలు.ఆ గోమాతను రక్షించడం ప్రతి హిందువు కర్తవ్యం, సనాతన ధర్మంలోని పవిత్ర భాగం.అదే ధర్మాన్ని కాపాడే గోరక్షకులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,గోవులను అక్రమంగా తరలించే వారిని కాపాడుతూ,గోరక్షకులపై దాడులు, హింసలు, కాల్పులు పెరుగుతున్నాయి.ఇటీవల వాహనాలతో తొక్కే ప్రయత్నాలు, శారీరక దాడులు, ఇప్పుడు కాల్పులుఇవి రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈరోజు జరిగిన ఘట్కేసర్ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనే ఉంది. కాల్పులకు పాల్పడిన ఇబ్రహీంను వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన శిక్ష విధించాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.ఇటీవల నిజామాబాద్‌లో కూడా పోలీసులు హత్యకు గురయ్యారు.ఇప్పుడు ఘట్కేసర్‌లో గోరక్షకుడిపై కాల్పులు జరిపి పోలీసులు, ప్రజలను ఛాలెంజ్ చేస్తున్నారు.ఇది ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది.

# వర్మ షిఫ్టింగ్ తప్పదా

కాకినాడ, అక్టోబరు 23,పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ రాజకీయ ప్రస్థానం ఎటూ అర్థం కాకుండా ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ కోసం తన స్థానాన్ని త్యాగం చేసిన వర్మకు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా? అన్న ప్రశ్న వర్మ వర్గీయుల నుంచి వినపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ కల్యాణ్ దాదాపు ఫిక్స్ చేసుకున్నట్లే కనపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ వదలిపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే పవన్ తన అడ్డాగా నియోజకవర్గాన్ని మార్చుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్నికయిన తర్వాత ఈ నియోజకవర్గానికి కొంత ఇమేజ్ ఏర్పడింది. అక్కడ భూముల ధరలు కూడా పెరిగాయి. అదేసమయంలో అక్కడ ఓటు బ్యాంకు కూడా పవన్ అక్కడే ఫిక్స్ అయ్యేలా చేసేటట్లే కనపడుతుంది. మరి మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏంటన్నది మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వర్మ పిఠాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేత కావడంతో పాటు టీడీపీలో కూడా కీలకమైన నేత. 2024 ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసినందుకు వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అప్పుడే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కూటమి ధర్మంతో పాటు జగన్ ను ఓడించాలన్న లక్ష్యంతో వర్మ కూడా పవన్ కల్యాణ్ విజయానికి కృషి చేశారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాత్రం పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య మాత్రం సఖ్యత లేదు. టీడీపీ నేతలను కట్టడి చేశామని చెప్పినప్పటికీ వర్మకు ఎలాంటి పదవి రాకపోవడం కొంత అసంతృప్తి వర్మ అనుచరుల్లో ఉంది.ఇక ఇటీవల మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలపై కూడా వర్మ అనుచరులు గరంగరంగా ఉన్నారట. నారాయణ తాను ఆ మాట అనలేదని సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వర్మను జీరో చేశామని టీడీపీ చెప్పడం వెనక ఇక భవిష్యత్ లో ఏ పదవి దక్కదని చెప్పకనే చెప్పినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్మకు అక్కడ ఎమ్మెల్సీ పదవో మరే పదవి ఇచ్చినా పిఠాపురం నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందని, అప్పుడు పవన్ కల్యాణ్ కు, తమకు గ్యాప్ ఏర్పడే అవకాశముందని పార్టీ నాయకత్వం వర్మకు భవిష్యత్ లోనూ ఏ పదవి దక్కే అవకాశముండకపోవచ్చని అంటున్నారు. మొత్తం మీద ఈ టర్మ్ లో మాత్రం వర్మ మాజీ ఎమ్మెల్యేగానే మిగిలిపోక తప్పదంటున్నారు.

# సొంత సామాజికవర్గంలోనే తప్పుతున్న పట్టు

ఏలూరు, అక్టోబరు 24, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నీతి నిజాయితీల పట్ల ఎవరికీ అనుమానం లేదు. అదే సమయంలో ఆయన మౌనం కూడా పార్టీని డ్యామేజీ చేస్తుందంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల విషయాల్లో కానీ, కొన్ని సంఘటనలపై కానీ పవన్ కల్యాణ్ సరైన రీతిలో స్పందించకుండా సైలెంట్ గా ఉండటం ప్రధానంగా జనసేన పార్టీ నేతలు, క్యాడర్ లోనూ అంతకంటే ముఖ్యంగా కాపు సామాజికవర్గంలోనూ అసంతృప్తి ఉంది. ప్రశ్నిస్తానని పార్టీని పెట్టిన పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయారన్న అభిప్రాయం ఎక్కువ మంది కాపు సంఘాల నేతలు కూడా వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో పవన్ వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టులు పెడుతున్నారు.. కానీ పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయన భాగస్వామి. ఆయనే ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అదే సమయంలో కొన్ని కేసులకు సంబంధించి ప్రభావం చూపే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం అంతర్గత సంభాషణల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంత బాగా లేవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కువగా అత్యాచారాలు, హత్యలు జరుగుతుండటం పట్ల ఆయన కలత చెందినట్లు పార్టీకి చెందిన ముఖ్య నేతలు చెబుతున్నారు. గతంలోనే హోం మంత్రి పదవిని తాను తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించిన పవన్ కల్యాణ్ తర్వాత పదుల సంఖ్యలో జరిగిన సంఘటనలపై మాత్రం బాహాటంగా స్పందించకపోవడాన్ని కాపు సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు... అయితే పవన్ కల్యాణ్ కేవలం తాను కాపు సామాజికవర్గానికి సంబంధించిన నేతను కాదని, అన్నివర్గాలకు చెందిన నేతనని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను కొన్నింటిని మంత్రి వర్గ సమావేశంలో ప్రశ్నిస్తున్నారని, కానీ బహిరంగంగా మాట్లాడే అవకాశం ఆయనకు ఇప్పుడు ఉండదని పార్టీ నేతలు చెబుతున్నారు. అయినా ఎప్పటికప్పుడు అన్యాయం జరిగితే వెంటనే స్పందిస్తున్నారని, అందుకు ఉదాహరణ భీమవరం డీఎస్పీ జయసూర్యపై చంద్రబాబుకు ఫిర్యాదు చేశారని ఉదహరిస్తున్నారు. సివిల్ వ్యవహారాల్లో తలదూరుస్తున్నారని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల ద్వారా చంద్రబాబుకు సమాచారం అందించారని అంటున్నారు. అయినా సరే పవన్ కల్యాణ్ మాత్రం ఇంతకు ముందులా ఫోర్స్ గా లేకపోవడం, అన్యాయాన్ని ప్రశ్నించకపోవడంపై సొంత పార్టీ నేతలతో పాటు కాపు సామాజికవర్గం నుంచి కూడా విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుంది.

# బయిటకు రా...
## కేడర్ లో ఒక్కటే డిమాండ్

విజయవాడ, అక్టోబరు 23, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కువ సమయం బెంగళూరులోనే ఉంటున్నారు. ఇప్పటికే 2024 ఎన్నికల్లో ఓటమి పాలయి దాదాపు రెండేళ్లకు దగ్గరపడుతుంది. ఇప్పటికైనా బెంగళూరు వదిలి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలకు, ముఖ్యమైన కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది. నెలలో ఇరవై నాలుగు రోజులు బెంగళూరులోనే జగన్ ఉంటున్నారు. కేవలం ఆరు రోజులు మాత్రమే తాడేపల్లికి వస్తున్నారు. అదీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకో.. నేతలతో సమావేశమవ్వడానికో ఆయన వస్తున్నారు. కానీ ఇకపై లాభం లేదని, ఇప్పటికే సమయం మించి పోయిందని, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదవుతున్నాయని, నేతలు కూడా బయటకు ఇంకా రావడం లేదని, దీనికి ప్రధాన కారణం జగన్ ఇక్కడ ఉండకపోవడమేనన్న అభిప్రాయం కార్యకర్తల్లో బలంగా కనిపిస్తుంది.. కానీ రాయలసీమలో అతి తక్కువ సార్లు మాత్రమే జగన్ పర్యటించారు. నిజానికి ఓటు బ్యాంకు, వైసీపీకి పట్టున్న రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రాయలసీమలో వైసీపీ నేతల మధ్య సఖ్యత కొరవడింది. ఇప్పటి నుంచే సీట్ల కోసం కొందరు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పటిష్టమైన క్యాడర్ ఉన్న రాయలసీమను అలా వదిలేస్తే రానున్న కాలంలో ఎలా అన్న ప్రశ్న వినపడుతుంది. జగన్ మాత్రం ఇంకా టైముందని చెబుతున్నారు. కానీ అప్పటికి నష్టం తీవ్రత మరింత పెరిగే అవకాశముందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో నాయకత్వం... నిజానికి ఇప్పటి వరకూ పార్టీకి క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదన్నది వాస్తవం. నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ కమిటీలను నియమించాలని కొద్దిరోజుల క్రితం జగన్ నేతలను ఆదేశించినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. చాలా నియోజకవర్గ ఇన్ ఛార్జుల విషయంలోనూ ఇంకా జగన్ నుంచి క్లారిటీ లేదు. గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చారు. అయితే అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు వెళ్లడం లేదు. మరొకవైపు జోగి రమేష్ వంటి నేతలు తాము మైలవరంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ బయటకు వస్తేనే తప్ప ఈ సమస్యలకు తెరపడదు. కానీ ఆయన బెంగళూరు వదిలి రాకపోవడంతో క్యాడర్ కు అదే బెంగ పట్టుకుందంటున్నారు.

# ఆస్ట్రేలియాకు ఆక్వా ప్రొడక్ట్స్

విజయవాడ, అక్టోబరు 23 అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు చెబితేనే ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. పన్నులు పెంచి ప్రపంచ దేశాలను కోలుకోలేని దెబ్బతీశారు. ఆ దేశానికి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వస్తువుల పై భారీగా సుంకం పెంచి ప్రపంచంలో చాలా దేశాలను ఇబ్బంది పెట్టారు. అందులో బాధిత దేశంగా ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. అక్కడ పెంచిన సుంకాలతో మన దేశంపై పెద్ద ప్రభావమే పడుతోంది. ముఖ్యంగా ఆక్వారంగం కష్టాల్లో పడింది. రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీ మంత్రి నారా లోకేష్ చతురతతో వ్యవహరించారు. అమెరికా ద్వారా జరిగిన నష్టాన్ని ఆస్ట్రేలియాతో బత్తి చేయడంలో లోకేష్ సక్సెస్ అయ్యారు. ఇది నిజంగా ఏపీలోని ఆక్వారంగానికి ఉపశమనం కలిగించే విషయమే.

అగ్రరాజ్యం అమెరికాకు ఏపీ నుంచి ఆక్వా ఉత్పత్తులుఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మొత్తం 100% ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికాకే తరలిస్తుంటారు. అయితే ఆక్వాపై అమెరికాలో సుంకాలు పెంచడంతో.. ఏపీలో వాటికి సంబంధించిన ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆక్వాతో పాటు పదిరకాల అనుబంధ రంగాలపై కూడా ఇది ప్రభావం చూపింది. ఒక్కసారిగా రొయ్యల ధరలు సైతం పతనం అయ్యాయి. వాస్తవానికి మన రొయ్యలు జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే అమెరికాకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తులపై సుంకం విధించడంతో అక్కడ డోర్ క్లోజ్ చేసినట్లు అయింది. దీంతో దేశీయ మార్కెట్ రంగంపై ఏపీ ఆక్వా ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు జపాన్ తో పాటు చైనాకు పరిమిత స్థాయిలోనే ఎగుమతులు అవుతున్నాయి. ఇటువంటి సమయంలో ఆస్ట్రేలియా ఏపీ ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం. దీని వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆస్ట్రేలియా ఆక్వారంగా అధికారులు, ప్రతినిధులు తో సమావేశం అయిన లోకేష్ వారిని ఒప్పించగలిగారు.ఆస్ట్రేలియా గతంలో భారత్ నుంచి రొయ్యలను దిగుమతి చేసుకునేది. అయితే వైట్ స్పాట్ వైరస్ రొయ్యలు కావడంతో భారత్ నుంచి దిగుమతులను రద్దు చేసుకుంది. అప్పటినుంచి మన రొయ్యలపై ఆస్ట్రేలియాలో నిషేధం కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు. ఏపీ ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమత్తుల అంశంపై వారితో చర్చించారు. ఏపీలో ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. 2027 అక్టోబర్ 20 వరకు భారతీయ రొయ్యలను ఆస్ట్రేలియా దిగుమతి చేసుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు అక్కడి ప్రతినిధులు ఆమోదం తెలిపిన డాక్యుమెంట్లను జతచేస్తూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఏ ఏ రకాల రొయ్యలు? ఎంత ధరకు దిగుమతి చేసుకుంటారు? అన్న వివరాలను ఆ పత్రాలలో ప్రస్తావించారు.నారా లోకేష్ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.' భారతదేశ నుంచి ఆస్ట్రేలియాకు రొయ్యల ఎగుమతుల్లో ఒక పెద్ద అడ్డంకి తొలగిపోయింది. గతంలో తెల్ల మచ్చ వైరస్ ఉన్న రొయ్యలను తొక్క తీయకుండా ఆస్ట్రేలియా దిగుమతి చేసుకోలేదు. కానీ ఇప్పుడు భారత్ నుంచి వచ్చే ఆ రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా అనుమతి ఇచ్చింది. ఈ విజయం వెనుక భారత్, ఆస్ట్రేలియా ప్రభుత్వాల కృషి ఎంతో ఉంది. వారికి నా కృతజ్ఞతలు. ఒకే మార్కెట్ పై ఆధారపడకుండా.. కొత్త మార్కెట్లను ఓపెన్ చేయడం చాలా ముఖ్యం ' అన్నారు మంత్రి నారా లోకేష్. వాస్తవానికి ఆస్ట్రేలియాతో పాటు సౌదీ అరేబియాలో మన రొయ్యలకు గిరాకీ ఉంది. అయితే తాజాగా ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకారం తెలపడంతో సుమారు 8వేల కంటైనర్ల రొయ్యలను ఎగుమతి చేసే అవకాశం ఉంది. అమెరికాతో సమానమైన ధర లభిస్తుందని తెలుస్తోంది. మొత్తానికైతే ట్రంప్ కొట్టిన దెబ్బను ఆస్ట్రేలియాతో భర్తీ చేశారు మంత్రి నారా లోకేష్.

# విస్తరణం...
## కేబినెట్ లో ఎర్త్.. బెర్త్..

విజయవాడ, అక్టోబరు 23, ఆంధ్రప్రదేశ్ లో మంత్రి వర్గ విస్తరణకు సమయం దగ్గరపడినట్లుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పదహారు నెలలు గడిచింది. అంటే మరో ఆరు నెలలు గడిస్తే రెండేళ్లు పూర్తవుతుంది. అయితే మంత్రి వర్గ విస్తరణ ఖచ్చితంగా ఉంటుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో అందరూ కొత్త వారే కావడంతో పాటు విపక్షానికి సరైన కౌంటర్ ఇవ్వడంలోనూ విఫలమవుతున్నారు. కొందరి మంత్రుల్లో సబ్జెక్ట్ పై అవగాహన కూడా లేదు. అనేక వివాదాలు ఈ పదహారు నెలల్లోనే చుట్టుముట్టాయి. చంద్రబాబు నాయుడు అంతా తాను ఒక్కడే అయి వ్యవహరించాల్సి వస్తుంది. జిల్లాలో కూటమి నేతల మధ్య తలెత్తిన విభేదాలను కూడా పరిష్కరించలేని పరిస్థితుల్లో ఉన్నారన్న అభిప్రాయంలో చంద్రబాబు ఉన్నారు. స్థానిక వ్యాపారాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి పాజిటివ్ వేవ్స్ ఉన్నాయని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో పాటు పెట్టుబడులు కూడా వస్తుండటంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిధుల కొరత ఉన్నా ఏ మాత్రం చెప్పింది చెప్పినట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయినా మంత్రులు దానిని పెద్దగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్న అభిప్రాయంతో చంద్రబాబు ఉన్నారు. జిల్లాలను పర్యటించడంతో పాటు అక్కడ కూటమి నేతల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించడంలోనూ మంత్రులు వైఫల్యం చెందుతున్నారన్న బలమైన అభిప్రాయం చంద్రబాబులో ఏర్పడింది. అందుకే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిసింది ఇప్పటికే మంత్రి వర్గ సమావేశాల్లో పలుమార్లు చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరించారు. అయినా కొందరిలో మార్పు రాకపోవడాన్ని గమనించారు. మంత్రులకు ఫైళ్ల క్లియరెన్స్ లోనూ, పనితీరులోనూ మార్కులు కూడా ఇచ్చారు. కానీ మంత్రుల్లో మార్పు కనిపించకపోవడంతో ఇక సమయం చాలని, ఎన్నికల టీంను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సిద్ధమయినట్లు సమాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఒక పోస్టు ఖాళీగా ఉంది. జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులున్నారు. బీజేపీకి చెందని ఒక మంత్రి ఉన్నారు. వాటితో సంబంధం లేకుండా మంత్రివర్గంలో పెద్దయెత్తున ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సారి మాత్రం ఎన్నికల టీం కావడంతో సీనియర్లకు అవకాశం కల్పించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొంత ఆందోళన బయలుదేరింది. ఎవరు ఉంటారో.. ఎవరికి ఊస్టింగ్ అనేది అన్న చర్చ జరుగుతుంది. ఇన్ -అవుట్ లపై కూడా పార్టీలో పెద్దయెత్తున ప్రచారం అయితే ఉంది.

ప్రస్తుతం క్యాబినెట్లో మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేనకు చెందిన ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు, టిడిపి నుంచి 19 మంది ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. రాజ్యసభ పదవుల సర్దుబాటులో భాగంగా మెగా బ్రదర్ నాగబాబు కు అవకాశం చిక్కలేదు. దీంతో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే ఆయనను ఎమ్మెల్సీ చేశారు. త్వరలో మంత్రి పదవిలోకి తీసుకుంటారని ప్రచారం నడిచింది. కానీ మంత్రివర్గ విస్తరణ వరకు ఆయన వేచి ఉండక తప్పదు. ఎందుకంటే నాగబాబుకు ఇవ్వాలనుకుంటే ఒక మంత్రి పదవి ఖాళీ ఉంది. కానీ అలా చేయలేదు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. పాజిటివ్ వేవ్స్ సైతం ఉన్నాయని సర్వేల్లో తేలుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండడంతో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. మరోవైపు సంక్షేమ పథకాలు కూడా అమలవుతున్నాయి. వైసిపి హయాంలో కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే అమలు చేసేవారు. ఇప్పుడు సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టింది కూటమి. అయితే ఇది ప్రభుత్వం పై సానుకూలంగా మారుతోంది.

కానీ దీనిపై మంత్రులు ప్రచారం చేసుకోలేకపోతున్నారన్న విమర్శ ఉంది. పనితీరులో వెనుకబడి పోతున్నారన్న ప్రచారం ఉంది. అందుకే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ నడుస్తోంది. చంద్రబాబుఅనవసరంగా తేనె తుట్టను కదులుస్తారా? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

మంత్రి పదవుల కోసం కూటమిలోనే చాలామంది నేతలు ఎదురుచూస్తున్నారు. అందులో సీనియర్లు సైతం ఉన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అటువంటి వారి జాబితా పదుల సంఖ్యలో ఉంది. ఇప్పుడు అనవసరంగా కెలికి మంత్రి పదవులు భర్తీ చేస్తారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే కచ్చితంగా ప్రజలనుంచి సంతృప్తి స్థాయి ఉండడంతో.. పూర్తిగా ఎన్నికలను ఉద్దేశించి.. కొత్త టీం రంగంలోకి వస్తుందని ప్రచారం జరుగుతోంది. సీనియర్లతో పాటు జూనియర్లకు సైతం మంత్రివర్గంలో స్థానం ఉంటుందని కొత్త టాక్ అయితే తెరపైకి వచ్చింది. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# పడక గదిలో సీసీ కెమెరాలు...

తిరుపతి, అక్టోబరు 23, ఒక మనిషిని గెలవాలంటే నేరుగా తలపడాలి. యుద్ధక్షేత్రంలో ప్రత్యర్థిని ఓడించాలంటే ముందుగా మన సత్తా ఏమిటో చూపించాలి. అలాకాకుండా వెన్నుపోటు పొడిచి.. దొడ్డి దారి ప్రణాళికలు రూపొందిస్తే దానిని యుద్ధ రీతి అనరు. ఇటువంటి విధానాన్ని అమలు చేసిన ఓ రాజకీయ నాయకుడు ఇప్పుడు తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నాడు. విపరీతమైన విమర్శలను చవిచూస్తున్నాడు. తట్టుకోలేక రాష్ట్రానికి దూరంగా ఉంటున్నాడు.ఆ రాజకీయ నాయకుడికి బలమైన నేపథ్యం ఉంది. ఆయన తండ్రి మంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆ నాయకుడు ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ అధికారంలో ఉంది. ఆ నియోజకవర్గ ప్రజలు దీవించారు కాబట్టి ఆయన ఎమ్మెల్యే అయ్యారు. మరోసారి ఆయన గెలవాలంటే గొప్ప పనులు చేయాలి. ప్రజల మనసులో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకోవాలి. అవసరమైతే తనకు శత్రుత్వం అనేది లేకుండా.. ప్రత్యర్థి అనే వ్యక్తి ఉండకుండా చూసుకోవాలి. ఇవన్నీ జరగాలంటే ముందుగా ఆ రాజకీయ నాయకుడిలో మంచితనం ఉండాలి. కానీ ఎమ్మెల్యే గా గెలిచిన ఆ నాయకుడిలో మంచితనం అనేది లేకుండా పోయింది. ముంచేతనం అనేది పెరిగిపోయింది. అన్నిటికంటే ముఖ్యంగా తనకు ప్రత్యర్థిగా ఉన్న ఒక మహిళపై పైశాచికత్వాన్ని ప్రదర్శించిన తీరు ఇప్పుడు ఆ రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనంగా మారింది.ఆమె ఉన్నత విద్యావంతురాలు. తన నియోజకవర్గానికి సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చారు. అంతేకాదు సేవా కార్యక్రమాలు కూడా విస్తృతంగా చేశారు. డబ్బు కూడా భారీగా ఖర్చు పెట్టారు. ఆమె భర్త కూడా ఇందుకు సహకరించారు. అయితే ఆమెకే టికెట్ అనుకుంటున్న క్రమంలో.. ఊహించిన విధంగా పొత్తు ఏర్పడింది.. దీంతో ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ పొత్తు ధర్మంలో భాగంగా భాగస్వామ్య పార్టీకి సపోర్టు ఇవ్వాల్సి వచ్చింది. దీంతో ఆమెకు ఎమ్మెల్యే యోగ్యం దక్కలేదు. సరే తమతో పొత్తు కుదుర్చుకున్న పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచారని.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని ఆమె గొప్పగా చెప్పుకుంది. అంతేకాదు అధికారంలోకి తమ పార్టీ భాగస్వామిగా ఉన్న సమూహం రావడంతో ఆనందపడింది. కానీ ఇక్కడే ఆమె ఆనందం ఆవిరైంది. దానికి ప్రధాన కారణం ఆ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే నే.ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆ నాయకుడి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. వచ్చే ఎన్నికల నాటికి తనకు రాజకీయ శత్రుత్వం ఉండకూడదని ఆయన భావించాడు. అందువల్లే తమ సమూహంలో ఉన్న పార్టీకి సంబంధించిన నాయకురాలికి అసలు రాజకీయ జీవితంలో లేకుండా చేయాలని అనుకున్నాడు. ఆమె దగ్గర పని చేస్తున్న ఒక వ్యక్తిని దగ్గరికి తీసుకున్నాడు. డబ్బు ఆశ చూపించాడు. అయితే ఆ నాయకురాలికి మరొక వ్యక్తితో సంబంధం ఉండేది. ఇదే అదనుగా భావించిన ఆ ఎమ్మెల్యే ఆ నాయకురాలి వద్ద పనిచేస్తున్న వ్యక్తితో చేయకూడని కార్యక్రమాలు చేయించాడు. ఆ నాయకురాలు పడకగదిలో సీసీ కెమెరాలు పెట్టించాడు.. దీంతో ఆ నాయకురాలు తన ప్రియుడితో సాగించే సరసాలు అందులో రికార్డ్ అయ్యాయి. ఈ వీడియోలు మొత్తం కూడా ఆ వ్యక్తి సదరు ఎమ్మెల్యేకు పంపించాడు. ఆ వీడియోలను అడ్డం పెట్టుకొని సదరు నాయకురాలిని బెదిరించేందుకు ఆ ఎమ్మెల్యే ప్రయత్నాలు మొదలు పెట్టాడు. కానీ ఇంతలోనే ఆ నాయకురాలు తన వద్ద పనిచేసే వ్యక్తి వీడియోలు పంపిస్తుండగా చూసింది.. ఆ తర్వాత ఈ విషయాన్ని తన భర్తకు వేరే విధంగా చెప్పింది. దీంతో ఆమె భర్త.. తన అనుచరులతో కలిసి ఓ ప్రణాళిక రూపొందించాడు. అంతేకాదు తమ వద్ద పనిచేస్తున్న ఆ వ్యక్తిని అంతం చేశాడు. ఈ వ్యవహారంలో అతడు ప్రస్తుతం జైల్లో ఉంటున్నాడు. ఆవుల మంద పోట్లాడుకుంటే దూడల కాళ్ళు విరిగినట్టు.. ఎమ్మెల్యే, ఓ నాయకురాలు మధ్య ఏర్పడిన వివాదం చివరికి ఒక మనిషి ప్రాణం పోవడానికి కారణమైంది. అతని కుటుంబాన్ని దిక్కులేని వాళ్ళను చేసింది. అందుకే సాధ్యమైనంతవరకు పెద్దల వ్యవహారాలలో వేలు పెట్టకపోవడమే మంచిది.

## పవన్ వర్సెస్ ఆర్ ఆర్ ఆర్

భీమవరం, అక్టోబరు 23, ఏపీలోఒక అంశం హాట్ టాపిక్ అవుతోంది. నిన్న రోజంతా భీమవరం డిఎస్పి జయ సూర్య వార్తల్లో నిలిచారు. ఆయన విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం ఈ ప్రచారానికి కారణం. కూటమినేతల పేర్లు చెప్పుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ డీఎస్పీ జయ సూర్య పై అనేక రకాల ఫిర్యాదులు వచ్చాయి. భీమవరం పరిధిలో పేకాట శిబిరాలకు అండగా నిలుస్తున్నారని.. సివిల్ కేసుల్లో తల దూర్చుతున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ని ఆదేశించారు డిప్యూటీ సీఎం. ఇదే విషయాన్ని హోం శాఖ మంత్రితో పాటు బిజెపి కార్యాలయానికి సైతం సమాచారం అందించాలని పవన్ డిప్యూటీ కార్యాలయ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచి ఇది హాట్ టాపిక్ గా మారింది. అయితే తాజాగా ఈ అంశంపై మాట్లాడారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు.గన్నవరం డిఎస్పీగా ఉండేవారు జయసూర్య. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత ప్రదర్శించే వారని ఆయన పై ఆరోపణలు ఉన్నాయి. ఓ కూటమి ఎమ్మెల్యే మద్దతుతో ఆయన భీమవరం లో పోస్టింగ్ ఇప్పించుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ డీఎస్పీని ఓ కూటమి ఎమ్మెల్యే అండదండగా నిలుస్తున్నారని ఒక టాక్ అయితే ఉంది. సరిగ్గా ఇదే సమయంలో రఘురామకృష్ణంరాజు స్పందించడం గమనార్హం. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫిర్యాదుతో సీఎం చంద్రబాబు సైతం ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. దీనిపై నివేదిక ఇవ్వాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించారు. మరోవైపు హోం మంత్రిత్వ శాఖ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం ఏమిటి అన్న ప్రశ్న వస్తోంది. ఆయన కేవలం హోదా ప్రకారమే డిప్యూటీ సీఎం కానీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఫైనల్ అని.. మరి పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తున్నారని విలేకరులు హోంమంత్రి వంగలపూడి అనితను ప్రశ్నించారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మాది ఎన్డీఏ ప్రభుత్వమని.. అంతా సమాచారం తమ వద్ద ఉందని.. శాఖల మధ్య సమన్వయం కొనసాగుతోందని చెప్పారు.తాజాగా దీనిపై స్పందించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు. భీమవరం డిఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందన్నారు. తనకున్న సమాచారం ప్రకారం జిల్లాలో పేకాట పై ఆయన నిఘా పుట్టారని.. అందుకే ఆయనపై అభియోగాలు వస్తున్నాయని అనుకుంటున్నాట్లు తెలిపారు. తన నియోజకవర్గం నుండి పరిధిలో ఎలాంటి పేకాట స్థావరాలు లేవని.. జూదం పై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు. తద్వారా రఘురామకృష్ణం రాజు భీమవరం డిఎస్పి కి క్లీన్ చీట్ ఇచ్చినట్లు అయింది. ఈ పరిణామం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో చూడాలి

# ఏపీలో హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి సహకారం అందించండి

## క్రికెట్, హాకీల్లో ఉమ్మడి శిక్షణా శిబిరాలు, ఫ్రెండ్లీ మ్యాచ్ లు నిర్వహించండి

## విక్టోరియా టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ తో లోకేష్ భేటీ

ఆస్ట్రేలియా (మెల్‌బోర్న్): విక్టోరియా రాష్ట్ర పర్యావరణ, టూరిజం, స్పోర్ట్స్ శాఖల మంత్రి స్టీవ్ డిమోపౌలోస్ ను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మెల్‌బోర్న్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారసత్వ పర్యాటకంలో విక్టోరియా ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ లో పాపికొండలు, విశాఖ బీచ్ వంటి సుందరమైన ప్రదేశాలు ఉన్నాయి. గ్రేట్ ఓషన్ రోడ్ తరహా పర్యావరణ బ్రాండింగ్ కు విక్టోరియా నైపుణ్యాన్ని ఏపీకి అందించండి. ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖతో కలిసి హెరిటేజ్ టూరిజం, మార్కెటింగ్, ఎకో సర్టిఫికేషన్ పై కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో 1053 కి.మీ.ల సువిశాల తీరం ఉంది. విక్టోరియా పోర్టు ఫిలిప్ బే ప్రాజెక్టు తరహాలో వాతావరణ సాంకేతికతను ఉపయోగించి ఏపీలో తీరప్రాంత స్థితిస్థాపకతపై ఉమ్మడి పరిశోధన, అభివృద్ధి (ఆర్ ఌ డి) కార్యక్రమాలు చేపట్టండి. విక్టోరియా సర్క్యులర్ ఎకానమీకి చేయూతనిస్తున్న వ్యర్థాల నిర్వహణ, కార్బన్ న్యూట్రల్ టూరిజం తరహా ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ తో కలిసి పనిచేయండి. విక్టోరియా మెల్‌బోర్న్ గ్రాండ్ ప్రిక్స్ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ ఈవెంట్ల నిర్వహణకు సహకారం అందించండి. ఏపీలోని ఈవెంట్ మేనేజ్ మెంట్ నిపుణులకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టండి. ఆంధ్రప్రదేశ్/విక్టోరియాలలో క్రికెట్, హాకీ వంటి క్రీడలకు సంబంధించి ఉమ్మడి శిక్షణా శిబిరాలు, స్నేహపూర్వక మ్యాచ్ లు నిర్వహించండి. స్పోర్ట్స్ సైన్స్ పై ఏపీ-విక్టోరియా నడుమ స్టూడెంట్ ఎక్స్ఛేంజి కార్యక్రమాలకు సహకారం అందించండి. విక్టోరియా అడ్వెంచర్ టూరిజం గవర్నెన్స్ (ఆల్పిన్ నేషనల్ పార్క్) తరహాలో ఆంధ్రప్రదేశ్ లోని అరకు (ట్రెక్కింగ్), పులికాట్ (వాటర్ స్పోర్ట్స్) అభివృద్ధికి చేయూతనివ్వండి. విక్టోరియా సంస్థల ద్వారా అడ్వెంచర్ గైడ్స్/రేంజర్ల సర్టిఫికేషన్, నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించండి. విక్టోరియాలోని ఆఫ్ షోర్ విండ్, సోలార్ రెన్యువబుల్ ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏపీలో యువతకు గ్రీన్ జాబ్స్ పై స్కిల్ డెవలప్ మంట్ కార్యక్రమాలకు సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# దిగొస్తున్న బంగారం ధర



ముంబై, అక్టోబరు 23, (న్యూస్ పల్స్)భగ్గున మండిన బంగారం ధరలు.. ఇప్పుడు చల్లబడుతున్నాయి. ఇన్నాళ్లు ఆకాశమే హద్దుగా పెరుగుతూ పోయిన గోల్డ్ రేట్లు.. కంప్లీట్ యూటర్న్ తీసుకున్నాయి. ఒక్కరోజులో 9వేలు దిగిపోవడంతో.. బులియన్ మార్కెట్లో కాస్తంత రిలీఫ్ కనిపిస్తోంది. ఈనెల 16న 24 క్యారెట్ల తులం బంగారం లక్షా 36వేల ధర పలికింది. ఇక లక్షన్నరే టార్గెట్‌గా పసిడి పరుగులు తీస్తుందని అంతా భావించారు కాని.. ఐరిగింది వేరు. బంగారం రూటు మార్చి దిగొస్తోంది. అమెరికా లెక్కల ప్రకారం ఔన్సు బంగారం 4360 డాలర్లను తాకింది. రెండ్రోజులు అక్కడే చక్కర్లు కొట్టి.. ఒక్కసారిగా టప్ మని పడిపోయింది. రెండు రోజుల్లో 300 డాలర్లు దిగింది. ఇంకా తగ్గుతుందన్న టాక్ ఉంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో బంగారం ధర లక్షా 25వేల 880కి చేరింది. ఇక కిలో వెండి ధర.. లక్షా 74వేల 900కి చేరింది. వెండి ఒకానొక దశలో లక్షా 88వేలకు చేరుకుని.. ఇప్పుడు పదిహేను వేల వరకు దిగివచ్చింది. మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ట్రంప్ పేల్చిన బాంబుతో బంగారం పడిపోతోంది. చైనాతో ఇన్నిరోజులు కయ్యం పెట్టుకున్న ట్రంప్.. ఇప్పుడు ఆ దేశంపై సుంకాలు ఎక్కువ రోజులు కొనసాగవని సంకేతాలు ఇవ్వడంతో బంగారం తగ్గుతున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అంతేకాదు.. కొన్ని రోజులుగా పెరుగుతూపోయిన బంగారం మార్కెట్లో.. ప్రాఫిట్ బుకింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదికూడా ఒక కారణమే. గతేడాది ట్రంప్ గెలిచిన దగ్గర్నుంచి పెరుగుతూపోయిన బంగారం ధర.. ఇప్పుడు తగ్గడానికి ముఖ్యమైన కారణమేంటంటే.. అనేక దేశాల్లో యుద్ధవాతావరణ పరిస్థితులు తొలగిపోయి.. సాధారణ పరిస్థితులు నెలకొనడం కూడా ఇంకో కారణం.

## భక్తి, ప్రేమ, వెలుగుల పండుగ

## హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో ఘనంగా గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్లో గురువారం నాడు శ్రీ గోవర్ధన పూజ, కార్తీక దీపోత్సవం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆధ్యాత్మిక ఉత్సాహం, భజనలు, కీర్తనలు, దీపాల వెలుగులతో వైభవంగా అలంకరించారు. మరోవైపు ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అద్భుతమైన గోవర్ధన పర్వత ప్రతిరూపం భక్తులను అమితంగా ఆకట్టుకుంది.

ఇందులో భాగంగా స్వామివారికి 56 రకాల ఫలహారాలు - మిఠాయిలు, వంటకాలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాలతో కూడిన అన్నకూట సమర్పణను భక్తిపూర్వకంగా నివేదించారు.

ఉదయం కార్యక్రమాలు ఆలయ గోశాలలో గోపూజతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆవులు, దూడలకు శ్రీకృష్ణ ప్రసాదాన్ని సమర్పించారు. గోవర్ధన పర్వత ప్రతిరూపం ఆవిష్కరణ జరిగింది. ఆ తర్వాత అన్నకూట మహోత్సవంలో భాగంగా అనేక రకాల నైవేద్యాలు సమర్పించి, అనంతరం భక్తులు గోవర్ధన పర్వతం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

హరేకృష్ణ మూమెంట్, హైదరాబాద్ అధ్యక్షులు శ్రీ సత్య గౌర చంద్రదాస ప్రభూజీ గోవర్ధన లీలల ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి ప్రసంగించారు.

ఇంద్రుడి ఆగ్రహం నుంచి బృందావన వాసులను రక్షించేందుకు దేవాదిదేవుడైన కృష్ణ పరమాత్ముడు, గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన సంఘటన, భక్తుల పట్ల భగవంతుడికి ఉన్న అపారమైన కరుణకు ప్రతీక అని ప్రభూజీ ప్రవచించారు. గోవర్ధనగిరిని ఆరాధించిన వారికి ఆరోగ్యం, సంపద, శాంతి మరియు శ్రేయస్సు తప్పక కలుగుతాయని ప్రభూజీ అన్నారు.

# టీచర్లకు టెన్షన్..

హైదరాబాద్, అక్టోబరు 23, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత తప్పనిసరి చేసింది ఎన్‌సీటీఈ. దీనిపై సుప్రీం కోర్టుకు వెళ్లగా అత్యున్నత న్యాయస్థానం కూడా నిర్ణీత గడువులోగా టెట్ అర్హత సాధించాలని స్పష్టం చేసింది. టెట్ లేనివారికి పదోన్నతులు, ఇంక్రిమెంట్ల విషయంలో ప్రాధాన్యం ఇవ్వొద్దని పేర్కొంది. అయితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విధుల్లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతిని ఎన్‌సీటీఈ తాజాగా పూర్తిగా తిరస్కరించింది. గతంలో ఎంపికైన ఉపాధ్యాయులకు కొంత వెసులుబాటు ఇవ్వాలని సంఘాలు, టీచర్లు రాసిన పత్రాలను తోసిపుచ్చింది.ఇటీవల సుప్రీం కోర్టు తీసుకున్న కీలక నిర్ణయం ప్రకారం, ఏ ప్రభుత్వ టీచర్ అయితే 5 ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశారో, అలాంటి ప్రతి ఒక్కరూ రెండు సంవత్సరాల వ్యవధిలో టెట్ అనివార్యంగా ఉత్తీర్ణత సాధించాల్సిందే. ఐతే ఇటీవల 2017లో పార్లమెంట్‌లో దిద్దుబాటు చేసిన నిబంధనలకు అనుగుణంగా తీసుకున్న తీర్పు కావడం గమనార్హం. సుప్రీం ధర్మాసనం చెప్పిన తీర్పును 2017లో పార్లమెంట్ చేసిన తీర్మానాన్నే ఆధారంగా చూపారు. అయితే, టీచర్లు తమ నియామకాలు అంతకు ముందు జరిగాయని, కొత్త నిబంధనల ప్రభావం అందరికీ వర్తించకూడదని అభ్యర్థించినా, ఆ వాదనను ఎన్‌సీటీఈ పరిగణనలోకి తీసుకోలేదు.టెట్ అర్హత విషయంలో వచ్చిన వినతులను ఎన్‌సీటీఈ తిరస్కరించడంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఇప్పటికే విధుల్లో ఉన్నవారు కూడా టెట్ ఉత్తీర్ణత కీలకంగా మారడంతో, ఉద్యోగ భద్రతపై అనేక మంది ఆందోళన చెందుతున్నారు. తాజా నిర్ణయానికి కొంతకాలంపాటు గడువు ఇచ్చినా, పరీక్ష పాస్ అయ్యేంత వరకు ఒత్తిడి తొలగదు.నూతన విధానాల అమలులో నాన్?టెట్ టీచర్లకు ఇక వెసులుబాటు లేకుండా మారింది. ఎన్నాళ్లుగా డ్యూటీలో ఉన్నా టెట్ అర్హత తప్పదు. విద్యారంగంలో నాణ్యతను పెంపొందించేందుకు తీసుకుంటున్న ఈ మార్గం కొంతమందికి సవాళ్లను, మరికొంతమందికి నూతన అవకాశం కావచ్చు.

## విద్యార్థినిపై టీచర్ అత్యాచారం

ఖమ్మం కూసుమంచి మండలంలో విద్యార్థినిపై ఉపాధ్యాయుడు వీరన్న అత్యాచారానికి పాల్పడ్డాడు. కొంతకాలంగా బాధితురాలిపై కన్నేసి లైంగిక వేధింపులు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు బాధితురాలిని రక్షణ కేంద్రానికి తరలించి, వీరన్నపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ముఖ్యమంత్రికి... పదవీ గండం..?

హైదరాబాద్, అక్టోబరు 23, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. కొన్ని మీడియాలు ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నాయి. రేవంత్ రెడ్డి అంటే గిట్టని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని బాహాటంగానే చెబుతున్నారు. మల్లికార్జున ఖర్గే తనను పరామర్శించడానికి వెళ్లిన కాంగ్రెస్ నేతలతో ఈ వ్యాఖ్యలు చేసినట్టు కథనాలు వచ్చాయి. అయితే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఇటువంటి వ్యాఖ్యలు పార్టీ నేతలు ముందు మల్లికార్జున ఖర్గే చేస్తారా? అన్న అనుమానం లేకపోలేదు. ఎందుకంటే జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉంటూ నేతలతో ముఖ్యమంత్రి పనితీరును తప్పుపట్టే విధంగా మాట్లాడటం అసాధ్యమన్నది రేవంత్ రెడ్డి వర్గీయుల వాదననిజానికి రేవంత్ రెడ్డిపై పార్టీ హైకమాండ్ కు నిజంగా అసంతృప్తి ఉంటే ఆయనను ఏదో ఒక వంకతో పదవి నుంచి తప్పించే వారు. అంతే తప్ప కాంగ్రెస్ నేతలతో ఆయన పనితీరును తప్పుపట్టే పని ఏ పార్టీ నాయకత్వం చేయదన్నది వాస్తవం. నిజానికి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చినప్పుడు కూడా రెండు సార్లు అధికారంలోకి రాలేదు. 2014 లో కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేకపోయింది. నిజంగా ప్రజలకు కేసీఆర్ పై గురి కుదిరి ఉంటే 2014 ఎన్నికల్లో విజయంతో సరిపెట్టేవారు. రెండోసారి కూడా ఆయనకే పట్టం కట్టారంటే కాంగ్రెస్ నేతల పట్ల సరైన నమ్మకం లేకపోవడమే. అంతేకాకుండా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రజలను కూడా ఆ రెండు ఎన్నికల్లో ఆకట్టుకోలేకపోయిందని రేవంత్ వర్గీయులు అంటున్నారు. 2023 ఎన్నికలకు ముందు పీసీసీ చీఫ్ పదవి దక్కించుకున్న తర్వాత రేవంత్ రెడ్డి జనంలోకి వెళ్లడమే కాకుండా పార్టీని గెలుపు దిశగా తీసుకు వచ్చారంటున్నారు. కేసీఆర్ మాటలకు ధీటుగా రేవంత్ రెడ్డి ప్రసంగం కూడా ప్రజలను ఆకట్టుకోవడం గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక కారణమన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు కూడా బాగా పనిచేయడం వల్లనే కాంగ్రెస్ గెలుపు సాధ్యమయింది. ఈ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ని తప్పించి మరొకరిని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టే సాహసం కాంగ్రెస్ హైకమాండ్ చేసే అవకాశం లేదు. నిధులు లేకపోయినా ఇచ్చిన హామీలను అమలు చేశారని, ముఖ్యమంత్రిపై పార్టీలో వ్యతిరేకత లేదన్నది వారుచెబుతున్న మాట. మొత్తం మీద తప్పుడు ప్రచారం చేయవద్దంటూ రేవంత్ రెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు.

## నారాయణరావు మృతదేహానికి పోస్టు మార్టం పూర్తి

## మృతదేహం తీసుకోవడానికి కుటుంబసభ్యుల నిరాకరణ

కాకినాడ తుని అత్యాచారం కేసు నిందితుడి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి కుటుంబసభ్యులు ముందుకురాలేదు. మృతుడికి ఇద్దరు భార్యలు వున్నారు. మృతదేహాన్ని తీసుకువెళ్లడానికి ఇద్దరు భార్యలు అంగీకరించలేదు. ఎవరూ రాకపోవడంతో పోలీసులు మృతదేహాన్ని మార్చురీలో ఉంచారు.

## నారాయణరావు మృతదేహం లభ్యం

తుని మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసు నిందితుడు నారాయణరావు మృతిపై రూరల్ సీఐ చెన్నకేశవరావు వివరణ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఐదు గంటలకి కోర్టులో ప్రొడ్యూస్ చేసే క్రమంలో ఎస్కార్ట్ తో తీసుకెళ్తుండగా చెరువు వద్ద ఘటన జరిగింది. నిందితుడు నారాయణ రావు వాష్ రూమ్ కెళ్లిన క్రమంలో వర్షం పడడంతో పోలీసులు చెట్టు కిందకు వెళ్లారు. ఆ సమయంలో ఒక్కసారిగా చెరువులో దూకేసాడు. రాత్రంతా వెతికినా బాడీ దొరకలేదు గురువారం ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లతో వెతకగా బాడీ దొరికిందని వెల్లడించారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహుని సేవలో కల్వకుంట్ల కవిత

యాదాద్రి ఎమ్మెల్సీ కవిత గురువారం నాడు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆమెకు పూల మాలలతోఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి పట్టువస్త్రాలు ,పూలు పండ్లు కవిత సమర్పించారు. వేదఆశీర్వచన మండపంలో ప్రత్యేక ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు, అధికారులు స్వామివారి ప్రసాదం అందజేసారు. కార్తీక మాసంలం దర్శంగా కార్తీక దీపాలు వెలిగించి సువర్ణ పుష్పార్చన చేసి కవిత మొక్కులు తీర్చుకున్నారు.

# పదవీ విరమణ వెతలు

హైదరాబాద్, అక్టోబరు 23, రిటైర్ ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రభుత్వ తీరుతో వారు కంట కన్నీరు పెడుతున్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందక.. వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాపాయ స్థితిలో కొందరు కొట్టుమిట్టాడుతుంటే.. మరికొందరేమో బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఇంట్లో ఎదిగిన బిడ్డ పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు.ఉద్యోగ విరమణ పొందాక జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్ల నుంచి.. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా పనికావడంలేదు. ఫైళ్లు ఫైల్ క్లియర్ చేయాలంటే వచ్చే మొత్తంలో 10 నుంచి 20 శాతం వరకు తమకివ్వాలని అధికారులు అడుగుతున్నారని పెన్షనర్లు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ పలుమార్లు సమీక్ష చేసినా వారి పరిస్థితి మార దంలేదు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.

ఇటీవల నల్లగొండ జిల్లాలో తనకు రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో మనోవేదనతో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంటినుంచి వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.కే కొండయ్య అనే మరో ఉపాధ్యాయుడు 'ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ను. ఎప్పుడు చనిపోతానో తెలియదు. ఆరో గ్యం విషమించింది. కడసారైనా తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చూసే భాగ్యం కలిగించం' డని ప్రభుత్వానికి మొరపెట్టుకొని ఇటీవల చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసింది.ముప్పై ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. కేసీఆర్ పెంచి న ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమయ్యాయి.అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు. ఇప్పటివరకు 8,672 మంది రిటైర య్యారు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 10 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్ల వరకు ప్రభుత్వం విడుదలచేయాల్సి ఉంది.సాధారణంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగు లు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నిం టినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం నెలలు గడుస్తున్నా పెన్షనర్లకు ఆ సొమ్మును ఇవ్వడంలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. ఆర్థిక భారంతో రిటైర్మెం ట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే అప్పట్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైర్మెంట్లు లేవు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. 2024లోనే 7,995 మంది రిటై రయ్యారు.ఈ ఏడాది 9,630మంది అవుతా రు, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పద వీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం సొమ్ములు చెల్లించడం లేదు. ఉద్యోగుల క్యాడర్ (స్థాయి)ను బట్టి ఇలా ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.30 లక్షలు, అత్యధికంగా రూ.80 లక్షలు రావల్సి ఉంది.ఇందులో జీపీఎఫ్ కిం ద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ.12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.16 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ.7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ.5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ.20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. ఉద్యోగుల జేసీసీ ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చల నేపథ్యంలో.. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ డబ్బులు గత నెలలో కొంత మొత్తంలో మంజూరు చేశారు.రిటైరైన ఉద్యోగులు) పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఇందుకు యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. రిటైరైన పెన్షనర్లకు ఉద్యో గ విరమణ తర్వాత చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరుకు సన్నద్ధమవుతున్నారు. బెనిఫిట్స్ అన్నీ విడుదల చేయా లని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ధర్నా చౌక్ వేదికగా నిరసన తెలపాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.పెండింగ్‌లోని బిల్లులన్నీ ఒకేసారి విడుదల చేయాలని అల్టిమేటం జారీచేసింది. నవంబర్ 10లోపు పెన్షనరీ బెనిఫిట్స్ జీపీఎఫ్, జీఎల్ఐ, గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డెడ్‌లైన్ జారీచేసింది.

లేకుంటే నవంబర్ 17న పెన్షనర్ల కుటుంబ సభ్యులతో కలిసి 33 సంఘాలతో జేసీసీ భారీ ధర్నాను ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో చేపట్టబోతోంది. ప్రభుత్వానికి నేడో రేపో జేసీసీ నోటీసులను అందించనుంది.బిల్లులు అందక కొంత మంది ఉద్యోగు లు, హెచ్ఎంలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. దీనిపై విచారిస్తున్న హైకోర్టు నాలుగు , ఆరు వారాల గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన సం దర్భాలు ఉన్నాయి. బెనిఫిట్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలిస్తున్నా, కొందరు అధికారులు చెల్లించ బడలేదు. విడుదల చేయాలంటే 10 నుంచి 20 శాతం కమీషన్లు అడుగుతున్నట్లు విమర్శలున్నాయి. ఇచ్చేవారి బిల్లులను చకచక క్లియర్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. కమిషన్లు అడిగేవారు కూడా ఒకనాడు పదవీ విర మణ పొందాల్సిందే కదా.. అని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్ లో శాంతిభద్రతలు క్షీణించాయి

## బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు

సికింద్రాబాద్ గోరక్ష సేవకుడు ప్రశాంత్ పై కాల్పులు జరగడం అమానుషమని బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. గత కొన్నాళ్లుగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని సర్జరీ చేయాలని వైద్యులు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మజ్లిస్ ఆగడాలు మితిమీరిపోయాయి. హైదరాబాదులో శాంతి భద్రతలు క్షీణించాయి. పోలీసులు, నిఘా వ్యవస్థ విఫలమైందని ఈ ఘటనతో మరోసారి తెలిసింది. గోరక్ష సేవకులకు ప్రభుత్వం పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు.

# పాపం.. మాధవీలత...



హైదరాబాద్, అక్టోబరు 23, గత ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ప్రధానంగా మీడియాలో హైదరాబాద్ నుంచి పోటీ చేసిన మాధవి లత గురించి చర్చ జరిగింది. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ ఓవైసీ మీద ఆమె పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా వినూత్నమైన విధానంలో ప్రచారం చేశారు. పైగా మాధవి లతకు సొంతంగా ఒక ఆసుపత్రి కూడా ఉంది. సమాజంలో పలుకుబడి కూడా విపరీతంగా ఉంది. అటువంటి మహిళను హైదరాబాద్ ఓటర్లు గెలిపించుకుంటారని అందరూ అనుకున్నారు. స్వయంగా హోంశాఖ మంత్రి అమిత్ షాను కూడా మాధవి లత గురించి ప్రస్తావించారు. వాస్తవానికి ఎన్నికల్లో ఫలితం బిజెపికి అనుకూలంగా వస్తుందనుకుంటే.. మాధవి లత ఊహించని విధంగా హైదరాబాద్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. దీంతో ఆమె ఒక్కసారిగా షాక్ అయ్యారు.ఓటమి తర్వాత కొంతకాలం పాటు ఆమె పెద్దగా కనిపించలేదు. ఇటీవల కాలంలో తన ఆసుపత్రిలో తగ్గించిన ఫీజుల గురించి ఆమె ఒక వీడియోలో మాట్లాడారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ శాసనసభకు ఉప ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి తరఫున ఆమె ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను వెళ్లి నేరుగా కలుస్తున్నారు. ఈ క్రమంలో బిజెపికి ఓటు వేయాలని.. హైదరాబాద్ నగర రూపురేఖలు బిజెపి ద్వారానే మారుతాయి అని ఓటర్లను కోరుతున్నారు. ఆమె రాజకీయ నాయకురాలు కాబట్టి.. పైగా బీజేపీలో ఉన్నారు కాబట్టి ఎన్నికల్లో అలా ప్రచారం చేయడం సర్వసాధారణం. అయితే మాధవి లత సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. మీడియాలో కూడా ప్రముఖంగా కనిపిస్తారు కాబట్టి.. ఆమె గురించి సహజంగానే ప్రజల్లో ఆసక్తి ఉంటుంది. పైగా స్వయంగా ఆమె ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆమెతో మాట్లాడేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆమెను కొంతమంది ఓటర్లు టార్గెట్ చేయడమే ఇక్కడ అసలైన విషాదం.మాధవి లత ప్రచారానికి వెళ్తున్న సమయంలో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. మోడీ మా ఖాతాలో డబ్బులు వేస్తానని చెప్పారని.. కానీ ఇంతవరకు వేయలేదని ఓటర్లు ఆమెను ప్రశ్నిస్తే.. వివిధ పథకాల ద్వారా మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయి కదా అని మాధవి లత సమాధానం చెప్పారు. అయితే ఆ పథకాలు తమదాకా రావడంలేదని ఓటర్లు అన్నారు. క్రితం ఎన్నికల్లో మీకే ఓటు వేశామని మెజారిటీ ఓటర్లు మాధవి లతతో చెప్పారు. దానికి ఆమె ఏ గుర్తుకు ఓటు వేశారని అడిగితే.. కారు గుర్తు అని చెప్పారు. కారు గుర్తు తమది కాదని.. తమది కమలం అని చెబితే.. ఏ గుర్తుకు ఓటు వేసినా పెద్దగా ప్రయోజనం లేదని ఓటర్లు పెదవి విరిచారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి అభివృద్ధి చేశారని.. మీరు ఏం చేస్తారో చెబితే ఓటు వేస్తామని ప్రజలు మాధవి లతను ప్రశ్నించారు. దానికి ఆమె ఆలోచించుకుని చెబుతామని అన్నారు. అలాంటప్పుడు మీరు మా వద్దకు ఎందుకు వచ్చారని కొంతమంది ఓటర్లు ప్రశ్నించారు. దీంతో ఆమె వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. వేగంగా వచ్చేశారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా కకావికలం

హైదరాబాద్, అక్టోబరు 23, మంత్రుల మధ్య సయోధ్య లేదు. చివరికి సాటి మంత్రిని మరో మంత్రి దున్నపోతు అని అనడానికి కూడా వెనుకాడడం లేదు. ఇది వివాదానికి కారణమైంది.. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. మధ్యలోకి కుండా సురేఖ కుమార్తె సుస్మిత రావడంతో ఆ వివాదం మరింత పెరిగింది. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కల్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరికి ఆ వివాదం తాత్కాలికంగా ముగిసినప్పటికీ పార్టీకి విపరీతమైన డ్యామేజ్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ముసలం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించిన బీటెక్ వంశీ అలియాస్ వంశీ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేస్తున్నందుకు గల కారణాలను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాను తాము కష్టపడి నిలబెట్టుకున్నామని.. కానీ చూస్తుండగానే అది కూలిపోతోందని.. దానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కారణమని వంశీ తన పోస్టులో పేర్కొన్నారు. గుండె బరువెక్కి, ఆవేదనతో రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు.. పార్లమెంట్ ఎన్నికల వరకు సోషల్ మీడియాలో ఎటువంటి సమస్య లేదని.. తమ పూర్తి స్వేచ్ఛతో పని చేశామని.. ఎప్పుడైతే ప్రైవేట్ వ్యక్తులు సోషల్ మీడియాలోకి వచ్చారో.. అప్పుడే పరిస్థితులు మారిపోయాయని వంశీ పేర్కొన్నారు. సోషల్ మీడియా పై ఎటువంటి అవగాహన లేని వ్యక్తులను తీసుకొచ్చారని.. వారంతా కూడా కష్టపడి పని చేసిన తన లాంటి వారిని అవమానానికి గురి చేశారని వంశీ తన లేఖలో ప్రస్తావించారు. ఉద్యోగాలు మానేసి.. పార్టీ కోసం కష్టపడిన సోషల్ మీడియా కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని కోరితే.. వివిధ కారణాలను చెబుతూ దాటవేశారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉంటే ఉండండి.. పోతే పొండి అంటూ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయని వంశీ పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ.. ఇప్పటికీ తమను మభ్య పెడుతూనే ఉన్నారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియాలో తనకు మాత్రమే కాదని.. అందరికీ ఇలాంటి పరిస్థితే ఎదురవుతోందని వంశీ వివరించారు. "ఇతర విభాగాల చైర్మన్ల ను మార్చినట్టే.. సోషల్ మీడియా చైర్మన్ కూడా మారితే పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నించాం. ఇదే విషయాన్ని రాష్ట్రంలో ఉన్న సోషల్ మీడియా వారియర్స్ అందరికీ చెప్పుకుంటూ వచ్చాం.. మీ కార్యాలయంలో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులకు పార్టీ పదవులు ఇచ్చారంటే పార్టీలో మీకెంత పవర్ ఉందో ఊహించగలం. కానీ ఆ పవర్ ను పనిచేసిన కార్యకర్తల కోసం ఉపయోగించి ఉంటే ఒకరైన బాగుపడేవారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించారు. 10 సంవత్సరాలు గులాబీ పార్టీ ప్రభుత్వ ఫలాలు పొంది.. పదవులు అనుభవించిన వారికి.. కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం కృషి చేసిన వారికి పదవులు ఇవ్వడం దేనికి.. ఇది పార్టీలో అంతర్గత సమస్యలను తెచ్చిపెడుతుంది కదా.. చివరిగా నేను చెప్పేది ఒకటే విషయం.. పార్టీ అనేది కార్యకర్తల సమూహం. వారికి గౌరవం ఇవ్వాలి. కార్యకర్తలను ఉద్యోగులుగా మార్చుకోవాలి అను చూడడం దారుణం. పార్టీని చెప్పుచేతల్లో ఉంచాలనుకోవడం పార్టీ విధానాలకు పూర్తి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అంటే స్మార్ట్ ఫోన్లు, లాప్టాప్ లు మాత్రమే కాదు. అంతకుమించిన శ్రమ ఉంటుంది. పార్టీ ఏజెండాను 365 రోజులు ప్రజలకు చేరవేసిన చరిత్ర మాది.

అటువంటి వేలాదిమంది కార్యకర్తలకు కృషి చేస్తే మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఈ రాజీనామా వెనుక ఎవరి బలవంతం లేదు. పూర్తిగా నా వ్యక్తిగతం. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తగా మాత్రమే పనిచేస్తాను. నా రాజీనామాతో నైనా పార్టీ నాయకత్వం మారాలి. పార్టీలో పని చేసే సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయం చేయాలని" వంశీ ఆ పోస్టులో పేర్కొన్నారు.

# నకిలీలు... మోసాలు...

ఆర్మూరు, అక్టోబరు 24, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వలసలు కాస్త తగ్గాయి. కానీ ఐదేళ్లుగా మళ్లీ విదేశాలకు వలసలు పెరుగుతున్నాయి. పల్లె, పట్టణ ప్రాంతాల్లోని ఎన్నో కుటుంబాలకి విదేశీ ఉద్యోగాలంటే గొప్ప ఆశ. స్థిరమైన ఉపాధి, మంచి జీతం, కుటుంబ జీవన ప్రమాణం మెరుగుండా మారుతుందని భావిస్తూ వేల మంది, ముఖ్యంగా గల్ఫ్ దేశాల వెలుపలికి వలస వెళుతున్నారు. నిరక్షరాస్యులు సాదాసీమ ఉద్యోగాలకు సిద్ధపడగా, విద్యావంతులు మెరుగైన అవకాశాల కోసం ప్రయత్నిస్తూ ఉంటున్నారు.విదేశీ మోజును కొందరు ఏజెంటు మోసాలకు పాల్పడుతున్నారు. విదేశాల్లో చోటుచేసే ఉద్యోగ అవకాశాల పేరిట డబ్బులు దండుకుని మోసం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేని సంస్థలు, వ్యక్తులు అక్రమ రీతిలో వలస అవకాశాలు కల్పిస్తున్నారని ప్రతీ ఏడాది కేసులు నమోదవుతున్నాయి. వేలాది మంది రూ. లక్ష నుంచి రూ.4 లక్షల వరకు చెల్లించి విదేశాలకు వెళ్తున్నారు. అక్కడకు వెళ్లాక సరైన ఉద్యోగం లేక మోసపోతున్నారు.నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, సిద్దిపేట, నిర్మల్ జిల్లాలకి చెందిన చాలా మంది ఉపాధి కోసం గల్ఫ్ బాట పడుతున్నారు. విదేశాలలో ( జోర్డాన్, ఇజ్రాయెల్ సరిహద్దు) అసాధారణ పరిస్థితుల్లో ఉన్నారు. కొందరు ఏజెంట్లను సంప్రదించగా, 'మీరు అమ్ముడయ్యారు' అనే భయంకరమైన సమాధానం ఇచ్చారు. మూడు లక్షల రూపాయలకు పైగా అప్పులు చేసి విదేశాలకు వెళ్లడం తీరని మోసానికే నిదర్శనం.బాధితులకు కొంత మేర సాయం తోటి తెలుగువారూ, ఎన్నారై సంఘాలూ అందిస్తున్నాయి. కొందరు వారి ద్వారా తల్లిదండ్రుల వద్దకు తిరిగిరాగలుగుతున్నారు. కానీ పెద్దశాతం వలసదారులు విదేశాల్లో దుర్భర జీవితాన్ని కొనసాగే పరిస్థితి. దేశంలో విదేశీ వలసలు, మానవ వనరుల చట్టాల ప్రకారం కన్సల్టెన్సీలు రిజిస్టర్ అయి ఉండాలి. తెలంగాణలో మంజూరైనవి 160 ఉండగా, నకిలీ ఏజెంట్లు నాలుగు రెట్లు ఎక్కువగా ఉన్నాయి. రెండేళ్లలో వలస మోసాల కేసుల్లో అనేకమంది అరెస్ట్ అయ్యారు.విదేశీ వలసల్లో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు అక్రమ ఏజెన్సీల మోసాలు, గుర్తింపు ఉన్న సంస్థల కొరత, బాధితులకు వ్యవస్థబద్ధమైన సహాయం లేకపోవడం. మరింత ప్రభావవంతమైన ప్రభుత్వ చర్యలు, ప్రజలకు అవగాహన, చట్టసంబంధ సమాచారం అవసరమన్నది తాజా ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయి.

# విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లు చేస్తున్న ముగ్గురు అరెస్ట్





జగిత్యాల మెట్పల్లి లో విలేకరుల ముసుగులో అమాయక ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మెట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.మెట్పల్లి మండలంలోని మెడిపల్లి గ్రామానికి చెందిన తారి రాజశేఖర్ (ఎల్పీ న్యూస్ యూట్యూబ్ చానల్), ఇబ్రహింపట్నం గ్రామానికి చెందిన బోడా దివాకర్ (జనం పవర్ పేపర్), మెట్పల్లి పట్టణానికి చెందిన నన్నపు రవిరాజు (విశ్వంబర వీక్లీ పేపర్) అనే ముగ్గురు కొన్ని రోజులుగా విలేకరులుగా నటిస్తూ ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.పెర్కిట్ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి జై బాబు తన తండ్రి నాగేశ్వరరావుతో కలిసి తమ లారీ ద్వారా ఇసుక వ్యాపారం చేస్తుంటారు. అక్టోబర్ 21న రాత్రి 11:30 గంటల సమయంలో, మెట్పల్లి స్టేషన్ సమీపంలో లారీ ద్వారా ఇసుక రవాణా జరుగుతున్న సమయంలో నిందితులు లారీని అడ్డగించి, "అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని" న్యూస్ పేపర్లో రాస్తామని బెదిరించి ?10,000 డిమాండ్ చేశారు. భయంతో బాధితులు ?5,000 నగదు ఇచ్చారు. మిగిలిన ?5,000 కూడా ఇవ్వాలని నిందితులు మరింత బెదిరింపులకు పాల్పడ్డారు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అక్కడికి చేరుకోవడంతో ముగ్గురు నిందితులు తమ మోటార్ సైకిళ్లపై పరారయ్యారు. పిర్యాది తిరుమలశెట్టి జై బాబు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి, ఈ రోజు వెంకటరావుపేట్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు మరియు ?1,500 నగదు స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

కరీంనగర్ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన న్యాతరి రాజు (37) అనే యువకుడు, కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రి మూసివేయడంతో పనిలేక, మానసికంగా ఇబ్బంది పడుతూ మంగళవారం మధ్యాహ్నం ఎస్సారెస్పీ కెనాల్ ప్రక్కన గల బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబానికి చెప్పకుండా మోటార్ సైకిల్ పై వెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టాడని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### సదాశివపేట (మం) ఆనంతసాగర్ వద్ద స్కూల్ బస్సుకి తప్పిన ప్రమాదం

సంగారెడ్డి సదాశివపేట నుంచి ఆనంతసాగర్ వెళ్తుండగా లిటిల్ బర్డ్స్ స్కూల్ బస్సు ఒక్కసారిగా రోడ్డు పక్కకి దూసుకెళ్లింది. విద్యార్థులు ప్రమాదంలో అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రోడ్డు బాగలేక ప్రమాదం జరిగిందని బస్సు డ్రైవర్ చెబుతున్నాడు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం అని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# కిస్సా...కుర్సీకా

అదిలాబాద్, అక్టోబరు 24, నిర్మ ల్ జిల్లాలో చేతి పగ్గాలను చేజిక్కించుకునేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీల ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈనెల 25 లోపు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో డిసిసి అధ్యక్షులు నియామకానికి క్షేత్రస్థాయిలో కసరత్తు పూర్తి కావ దంతో ఎంపికపై ఆసక్తి నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రాజకీయ చైతన్య ఉన్న నిర్మల్ జిల్లాలో అధ్యక్ష పదవికి పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడం అందులో సీనియర్ నేతల ఉండడంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న అంశంపై జిల్లా కాంగ్రెస్లో తీవ్రంగా చర్చ జరుగుతుంది.ప్రస్తుతం నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కే శ్రీహరిరావు డిసిసి అధ్యక్షు నిగా రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసిసి అధ్యక్ష పదవి చేపట్టిన శ్రీహరి రావు కాంగ్రెస్ జిల్లా బాధిత లను కూడా నిర్వర్తిస్తూ వస్తున్నారు.

కర్ణాటక చెందిన మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అజయ్‌సింగ్ నిర్మల్ ఖానాపూర్ ముథోల్ నియోజకవర్గం బ్లాక్ స్థాయి సమావేశాలు నిర్వహించి బీసీసీ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ నిర్వహించారుఅఖిలభారత కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షు లు ఎంపిక విషయంలో ఈసారి పారదర్శకత పద్ధతిలో ఎంపికకు శ్రీకారం చుట్టింది. రాజకీయ ప్రాబల్యం ఉన్న నేతలకు కాకుండా ప్రజలతో సంబంధాలు ఉండి పార్టీ కార్యక్రమాలు నిర్వహించి ఈ నాయకుడిని అయినా డీసీసీ అధ్యక్షులు ఎంపిక చేసుకోవచ్చని సూచించింది. నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి కోసం మొత్తం 20 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు తో పాటు సీనియర్ నాయకులైన పత్తిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అల్లూరి కృష్ణావేని, దశరథం రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జున్ మత్ అలీ, అనుముల భాస్కర్, ముడుసు సత్యనారాయణ, గంగారెడ్డి, ఆనందరావు పటేల్, రాజుర సత్యం తదితర సీనియర్ నాయకులతో పాటు జూనియర్ నాయకులు కూడా ఉన్నారు. డిసిసి అధ్యక్షులు ఎన్నికలు పేర్ల కసరత్తు పూర్తి అయి ముగ్గురు పేర్లను ఢిల్లీకి పంపినట్టు ప్రచారం జరుగుతుంది ఇందులో అయితే డిసిసి డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, గ్రంథాలయ చైర్మన్ అర్జుమత్ అలీ, సీనియర్ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పేర్లు ఉన్నట్టు తెలుస్తోంది.

కాంగ్రెస్ పార్టీలో ఐదు సంవత్సరాలుగా పనిచేసే ఉం డాలని ఒకరికి ఒక పదవి ఇవ్వాలని ప్రజల అభిప్రాయం మీదకి ఎంపిక బాధితులు చేపట్టాలని రాజకీయ లాబింగ్లకు దూరంగా ఉంటూ జిల్లాలో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేయాలని రాష్ట్ర పరిశీలకులను ఆదేశించింది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 15 మందిపైగా 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి అధికంగా ఉన్నారు.ఇందులో కాంగ్రెస్ పార్టీలో గ్రంథాలయ చైర్మన్ అర్జుమాత్ అలీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు దశర థం రాజేశ్వర్ బైంసాకు చెందిన మాజీ మార్కె ట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పార్టీలతో పాటు మరో నలుగురు ఉంటారని పార్టీ నేత లు చెప్తున్నారు. అయితే జిల్లాలో రాజకీయ చైతన్యం అందర్నీ కలుపుకుపోయే నేతలు ప్రజలతో ఉన్న సంబంధాలను దృష్టిలో పెట్టుకొని డిసిసి అధ్యక్షుని ఎంపిక నిర్వహించే విధంగా కసరత్తు జరుగుతుంది. డిసిసి అధ్యక్షుని ఎంపికకు తన పేరు కూడా పరిశీలిం చాలని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురా లు కృష్ణవేణి కూడా దరఖాస్తు చేసుకున్నారు. నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి చేపట్టేందుకు జిల్లాలోని ముఖ్య నేతలంతా కూడా తమ రాజకీయ పలుకుబడితో ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం చేసిన కార్యక్రమాలు రాజకీయ ప్రాబల్యం సీనియర్ నేత రాజకీయ అనుభవం తదితర అంశాలను వివరిస్తూ డిసిసి అధ్యక్ష పదవిని తమకే కేటాయించాలని రాష్ట్ర అధిష్టానం పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు.

జిల్లాలో నిర్మల్ ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాలు ఉండగా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య గ్రూపు వివరాలు చాప కింద నీరుల ఉండడంవల్ల డిసిసి అధ్యక్షులు ఎంపిక విషయంలో తమవారికి అవకాశం ఇవ్వాలని ఎవరికి వారి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీ కార్యక్రమంలో మాత్రం డిసిసి పదవి ఎవరికి ఇచ్చిన కలిసి పని చేస్తామని చెప్తూనే క్షేత్రస్థాయిలో మాత్రం తమ వర్గానికి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబడుతున్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షుని ఎంపికపై తర్జన భర్జన జరుగుతుంది ఏదేమైనా నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్షుని ఎంపిక పార్టీకి పెను సవాలుగా నిలవనున్నట్టు రాజకీయ చర్చ జరుగుతుంది.నిర్మల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా డీసీసీ అధ్యక్ష పదవిని ఓసి సామాజిక వర్గానికి కేటాయిస్తున్నందున ఈసారి బీసీలకు కేటాయించాలని బీసీ నేతలు పట్టుబడుతున్నారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమా ర్‌గౌడ్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతు న్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షులు ఎంపికలు కూడా బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ నేతలు కోరినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సామాజిక సమీకరణల నేపథ్యంలో డిసిసి అధ్యక్షుని ఎంపిక ముడిపై ఉన్నందున రాష్ట్ర అధిష్టానం ఏ జిల్లాలో ఏ సామాజిక వర్గానికి కేటాయించాలని తీవ్రంగా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని మాజీ మంత్రులైన వేణుగోపాలచారి ఏ ఇంద్రకరణ్‌రెడ్డి, గడ్డం వినోద్ కుమార్ ప్రస్తుత మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా తీసుకొని డిసిసి అధ్యక్షుని ఎంపిక చేసే విధంగా పార్టీ చర్యలు తీసుకుంటుంది. ఇప్పటివరకు నిర్మల్ జిల్లా లో డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి పోవడానికి ఇతర వర్గాల ఆధిపత్యమేనని ఈసారి తమకు తప్పకుండా అవకాశం కల్పిస్తారని బీసీ నేతలు ఎదురుచూస్తున్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం?. ఇద్దరు మృతి



వికారాబాద్ చేవెళ్ల మండలంలోని మల్కాపూర్ ప్రధాన రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం స్కూటీని ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మృతులు యాలాల మండలానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..

# వైకాపా హయంలో ఏరులై పారిన నకిలీ మద్యం

ఏలూరు నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు, ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను తీసుకువచ్చినట్లు చింతలపూడి శాసనసభ్యులు సొంగా. రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిన సమస్యల్లో నకిలీ మద్యం ఒకటని అన్నారు.గత ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఏరులై పారించిందని, దానిని లీగలైజ్ చేసిందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక వ్యవస్థలను ప్రక్షాళన చేయడం ప్రారంభించిందని చెప్పారు.గత పాలనలో నాణ్యమైన మద్యం లేకపోవడం, ధరలు విపరీతంగా ఉండడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం దిగుమతి అయ్యేదని చెప్పారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారిందని అన్నారు.

గత పాలకులు అన్ని వాళ్ల సొంత బ్రాండ్లనే లీగల్ చేశారని, ట్రాన్స్పోర్ట్ కూడా సొంత వాళ్లకు ఇచ్చారని, ఇల్లీగల్ నేర సామ్రాజ్యం ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పుడు దానిని పూర్తిగా కంట్రోల్లో ముఖ్యమంత్రి పెట్టరాని అన్నారు. రాష్ట్రంలో బెస్ట్ మద్యం పాలసీ తీసుకువచ్చారని,నాణ్యమై మందుని సరసమైన ధరలకు అందిస్తున్నారని తెలిపారు. మద్యం బాటిల్ మీద క్యూఆర్ కోడ్ స్కానింగ్ ఉంటుందని, దానిపై స్కానింగ్ చేస్తే, మద్యం బాటిల్ ఎక్కడ తయారైంది పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి అని తెలిపారు.గత ప్రభుత్వ హయంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ ముందు తాగి 27 మంది చనిపోయారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను ఎవరు పట్టించుకోరని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాటూరి. వెంకటరామయ్య, గుత్త. వెంకటేశ్వరరావు,ఇసుక శీను, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను చర్చికి తీసుకుపోయిన పాస్టర్

## పోలీసులకు పిర్యాదు




మెదక్ వెల్దుర్తి (మం) శెట్టిపల్లిలో పాస్టర్ నిర్వాకం బయటపడింది. స్కూల్ కి అని చెప్పి విద్యార్థులను చర్చికి తీసుకెళ్లాడు. చర్చిలో విద్యార్థులతో ప్రార్థనలు చేయించి సోషల్ మీడియాలో పెట్టడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పాస్టర్ ఏసుపై పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. చివరకు విద్యార్థుల తల్లిదండ్రులకు పాస్టర్ క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.






# రేణుకుంట లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ





కరీంనగర్ తిమ్మాపూర్ మండలం రేణుకుంట లో వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ జరిగింది. దుండగులు సీసీ కెమెరా కేబుల్ కట్ చేసి దొంగతనానికి పాల్పడం?డారు. రోల్డ్ గోల్డ్ నగలు, నగదు అపహరించారు. మూడేళ్లలో రెండవసారి వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ జరిగింది. మూడు నెలల క్రితం అదే గ్రామంలోని సాయిబాబా ఆలయంలో చోరీ జరిగింది. ఆలయాలకు రక్షణ కరువైందని స్థానికులు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు. పోలీసులు విచారణ చేపట్టారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యం

నల్గొండ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి.. పలు చోట్ల ఊకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఉదయం భగ భగమంటూ భానుడు మెరుపులు మెరుపుస్తుండగా.. మధ్యాహ్నం తర్వాత అకస్మాత్తుగా వాతావరణం లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నిమిషాల వ్యవధిలోనే వాతావరణం మారిపోయి వర్షాలు కురుస్తున్నాయి. దీంతో, గురువారం ఉదయం నుంచి ఆరబోసిన ధాన్యం.. కుప్పగా చేర్చేలోపే అకాల వర్షంతో దాన్యం వర్షార్పణం అవుతుంది. ఇది గత మూడు రోజులుగా రైతులకు నిత్య కృత్యమైంది. మరోవైపు 17 తేమశాతం వచ్చిన దాన్యం సైతం, వాతావరణ మార్పుతో కొనుగోలు జరపడం లేదు. ఈ క్రమంలో.. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# విద్యార్ధినులకు అసభ్యకర మెసేజీలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ ప్రైవేట్ పాఠశాలలో పీఈటీ మోహన్ నాయక్, టీచర్ కిరణ్ లు అక్కడ చదివే అమ్మాయిలను సోషల్ మీడియా మాధ్యమాల్లో అసభ్యకరమైన మేసేజ్ లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు పోలీసులకు పిర్యాదు చేసారు.

# సెల్ టవర్ పై నుంచి దూకి ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల కోనరావుపేట మండలం మామిడిపల్లిలో దారుణం జరిగింది. సెల్ టవర్ పై నుంచి దూకి గుమ్మడి బాబు ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య పిల్లల ఎదుటే టవర్ పై నుంచి దూకాడు. బుధవారం రాత్రి ఓ డిన్నర్ వెళ్ళగా గొడవ జరిగిందని కుటుంబ సభ్యులు వెల్లడించారు. బాబు ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. మృతుడు, భార్య ప్రవళిక పదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో దుబాయ్ వెళ్ళి నెల రోజుల క్రితమే స్వగ్రామానికి వచ్చాడు న బాబు. పోలీసులు ఆత్మహత్యపై ఆరా తీస్తున్నారు.

# సోను ను పరామర్శించిన మాజీ ఎంప మూర

సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గో సంరక్షకుడు సోను ను మాజీ ఎంపీ బూర నర్సయ్య పరామర్శించాడు. మూర నర్సయ్య మాట్లాడుతూ గో సంరక్షకులు కూడా ఆయుధాలు వాడే పరిస్థితి తెస్తారా. వారికో న్యాయం మాకు న్యాయంలా పరిస్థితి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ఇంత అనుభవిస్తుందని విమర్శించారు.

# కాల్పులు బాధాకరం

# పోలీసులు క్షమాపణ చెప్పాలి

### గో అక్రమ రావాణాను ప్రోత్సహిస్తున్న పోలీసులు, ప్రభుత్వం

### కేంద్ర మంత్రి బండి సంజయ్

సికింద్రాబాద్.. మేడిపల్లి యంనం పేట్ వద్ద కాల్పులలో గాయపడి యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోరక్ష దళ్ సభ్యుడు ప్రశాంత్ సింగ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గోరక్ష చేస్తున్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరప బాధాకరం అన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం పోలీసులు తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.జూబ్లీహిల్స్ ఎన్నికల ఓట్ల కోసమో, డబ్బుల కోసం ప్రశాంత్ సింగ్ ఇలా చేశారని జరుగుతున్న ప్రచారం సరికాదని అన్నారు.వెంటనే పోలీసులు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ గోవులకు,గో రక్షకులకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గోరక్షకుల పట్ల వ్యవహరిస్తున్న తీరు హేయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులే కొట్లాడుతున్న పరిస్థితి ఏర్పడిందని,ప్రభుత్వం నిలబడుతుందా..కుప్పకూలుతుందా తెలియని పరిస్థితి నెలకొందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.పోలీసులు ప్రభుత్వమే గో అక్రమ రవాణాను ప్రోత్సహిస్తుందన్నారు.పోలీసుల నిర్వహించిన మీడియా సమావేశంలో గో అక్రమ రవాణా దారులకు కోటి రూపాయలు నష్టం వచ్చిందని చెప్పడం సిగ్గుచేటన్నారు.రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,పోలీసులు దళారీగా మారి గోవధను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.

తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిఘా వ్యవస్థ నిర్వీర్యంగా మారిందనీ దుయ్యబట్టారు.తెలంగాణ రాష్ట్రంలో తుపాకీ కాల్పుల సంస్కృతి పెరగడానికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణం అన్నారు. ఇటీవల నిజామాబాదులో కానిస్టేబుల్ ను హతమార్చడం, నిన్న గోరక్షకుడు ప్రశాంత సింగ్ పై జరిగిన దాడులే నిదర్శనమని తెలిపారు.ప్రశాంత్ సింగ్ పై దాడికి పాల్పడ్డ బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు

### మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ,నకరికల్లు తహశీల్దారు కె.పుల్లారావు వెల్లడి

నకరికల్లు, నకరికల్లు తహశీల్దారు కె.పుల్లారావు గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాతావరణ శాఖ పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపినట్లు ఆయన చెప్పారు. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైతులు చేలల్లో కరెంటు పనులు చేయడం కాని, మోటర్లు దగ్గరకు వెళ్ళడం కాని చేయవద్దని సూచించారు. రోజు వారి కూలీలు వర్షం పడుతుందని చెట్ల క్రిందకు వెళ్ళవద్దని తెలిపారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి కనుక ప్రజలు కూడా చెట్ల క్రిందకు వెళ్ళవద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో మాత్రమే బయటకు రావాలని కోరారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల తొలిగింపు

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తాజగా తాజాగా 500 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది. ఇప్పటికే 5 వేల మంది కార్మికులు ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డారు. మరో వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికుల తొలగింపుకు సన్నాహాలు జరుతున్నాయని సమాచారం. యాజమన్యం తీరుపై కార్మిక సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

## ధర్మపురిలో యమధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు....

### యముడికి అభిషేకాలు నిర్వహించిన అర్చకులు

ధర్మపురి క్షేత్రంలో దక్షిణాధిపతియైన యమధర్మరాజు యమ ద్వితీయ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. దేశంలోనే అరుదైన దేవాలయాల్లో ధర్మపురి యమ ధర్మరాజు ఆలయము ఒకటి. యమ ద్వితీయ రోజు యమధర్మ రాజు తన చెల్లి యమునాదేవి ఇంటికి యమ లోకానికి తాళం వేసి భోజనానికి వెళ్తాడని బావిస్తు, యమద్వితీయ సంధర్భంగా యమునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అయుష్య హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు చేపట్టారు. మూల మూర్తికి పంచామృతాలతో... సుగంధ భరిత ద్రవ్యాలతో...సువర్ణోధకం...పుస్పోధకంతో వేద పండితుల వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా మన్యసూక్తం... లక్ష్మి సూక్తంతో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అలంకరణ అష్టోత్తర శతనామావళి అర్చనలు దూప? దీప? ఫల నివేదన ?నక్షత్ర హారతి?కుంభ హారతి? కర్పూరం హారతి సమర్పించారు. లోక కళ్యానార్థం లోకములోనీ ప్రతి ప్రాణికీ అప మృత్యువు బాధలు తొలగి పోవాలని మహామృత్యుంజయ హోమం?ఆయుష్యా హోమం. పూర్ణాహుతి. కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు అర్చకులు తెలిపారు. ధర్మపురి లో ప్రతి యమ ద్వితీయ రోజు భక్తులు పెద్ద సంఖ్యలో యమ ధర్మరాజు ఆలయంలో జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొని యమ ధర్మరాజుకు అధిపతియైన శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకుంటారు. యమునికి అధిపతి నరసింహుడు కావడంతో ధర్మపురి యమధర్మరాజుతో పాటూ శ్రీ లక్ష్మీనరసింహస్వామినీ దర్శించుకుంటే యమలోక ప్రాప్తి ఉండదని స్వర్గ లోక ప్రాప్తి లభిస్తుంది అని ధర్మపురి క్షేత్ర స్థల పురాణల్లో చెప్పబడినట్లు పండితులు అంటున్నారు. ధర్మపురి కి వస్తే యమపురి లేదంటారు. దీనితో
సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి ప్రత్యేక పూజలు హోమంలో పాల్గోని యమగండ దీపంలో నువ్వుల నూనె పోసి గండాలు తొలగించి తమను కాపాడమని యమ ధర్మరాజు ఆలయములో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కటకిటలాడింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు
# 135 నామినేషన్ల అంగీకారం

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మూడు పార్టీల ప్రధాన అభ్యర్థులతోపాటు 81 మంది వేసిన 135 నామినేషన్లను అంగీకరించారు. మిగతా వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉపఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో ఈ స్థానాన్ని తామే దక్కించుకోవాలని గోపీనాథ్ భార్య సునితకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. అయితే ఆమె చట్టబద్ధంగా భార్య కాదంటూ నామినేషన్ స్క్రూటీనీ టైంలో బాంబు పేల్చాడు గోపీనాథ్ మొదటి భార్య కుమారుడు. ఆయనకు తానే వారసుడిని అంటూ ప్రకటించడం సంచలనంగా మారింది. స్క్రూటీనీని నాటకీయ పరిణామాల మధ్య 17 గంటలపాటు నిర్వహించారు. ఇలా నిర్వహించిన స్క్రూటీనీలో 211 మంది అభ్యర్థులు వేసిన 321 నామినేషన్లను పరిశీలించారు. ఇందులో 81 మందికి చెందిన 135 మంది నామ పత్రాలకు మాత్రమే ఆమోదం తెలిపారు. మిగిలిన 130 మంది అభ్యర్థులకు చెందిన 186 నామినేషన్లు తిరస్కరించారు.ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్న ఓయూ నిరుద్యోగ యువత, ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు భారీగా వచ్చి నామినేషన్లు వేశారు. 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖు చేశారు. చాలా వరకు సరైన పత్రాలు లేకపోవడం, రూల్స్కు అనుగుణంగా లేని వాటిని అధికారులు తిరస్కరించారు.

## రెండవసారి తల్లి కాబోతున్న ఉపాసన

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు మరోసారి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే మరో బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఉపాసన తాజాగా షేర్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. రాబోయే చిన్నారికి గ్రాండ్ వెల్ కం చెబుతూ ఉపాసనకు స్పెషల్ వేడుక నిర్వహించారు. 'ఈ దీపావళి పండుగ. రెట్టింపు వేడుకలు, రెట్టింపు సంతోషం' అంటూ రాసుకొచ్చారు ఉపాసన. కుటుంబ సభ్యులందరూ కలిసి ఉపాసనకు కొత్తబట్టలు పెట్టి ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి సురేఖ దంపతులు, నాగబాబు, నిహారిక కొణిదెల, లావణ్య త్రిపాఠి ఇలా మెగా ఫ్యామిలీ మొత్తం వేడుకలో సందడి చేశారు. ఈ వీడియో వైరల్ అవుతోంది. అయితే, క్లీంకార ఫేస్ మాత్రం ఎక్కడా రివీల్ చేయకుండా జాగ్రత్త వహించారు.
చరణ్, ఉపాసన ప్రేమ వివాహం చేసుకోగా... దాదాపు 11 ఏళ్ల తర్వాత 2023లో వీరికి క్లీంకార జన్మించారు. గత కొంతకాలంగా మెగా ఫ్యామిలీ నుంచి గుడ్ న్యూస్ వస్తుందనే వార్తలు హల్చల్ చేశాయి. వాటిని నిజం చేస్తూ అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఉపాసన రెండో ప్రెగ్నెన్సీ కాగా... కచ్చితంగా ఈసారి వారసుడి ఎంట్రీ కన్ఫర్మ్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## ఉచిత గుండె పరీక్షల శిబిరానికి విశేష స్పందన



పాములపాడు మండల కేంద్రంలో, గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ ఆధ్వర్యంలో కర్నూలు గౌరిగోపాల్ హాస్పిటల్ వారి ఉచిత గుండె పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య బృందం వారు వచ్చిన రోగులకు గుండె వైద్య నిపుణులు డాక్టర్.ప్రణయ మొలక గుండె సంబంధించిన బీపీ టెస్ట్ లు, షుగర్ టెస్ట్ లు, గుండె సంబంధించిన రోగులకు ఛాతీలో నొప్పి, గుండె దడ, మరియు, ఈసీజీ, యాంజియో గ్రామ్ పరీక్షలు నిర్వహించారు. నడుస్తున్నపుడు ఆయాసం వచ్చిన కానీ, ఛాతీలో నొప్పి ఉన్న కానీ, వారందరికీ తగిన విధంగా పరీక్షలు చేసి తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ డాక్టర్.ప్రణయ మాట్లాడుతూ జాగ్రత్తలు, సూచనలు ముఖ్యంగా ధూమపానం (మత్తు) ఆల్కహాల్ కి యువత దూరంగా ఉండాలన్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో చాలా చోట్ల యాక్సిడెంట్లు, మరియు రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయన్నారు. యువత మత్తు పదార్థాలు, ధూమపానం వల్ల జరిగే నష్టాలు మరియు కుటుంబాలు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆయిల్ ఫుడ్ నీ తక్కువ తీసుకొవాలన్నారు. కొలస్ట్రాల్ ఎక్కువ ఉన్న కూడా ఈ గుండె కు హానికరంగా ఉంటుందన్నారు. నడుస్తున్నపుడు ఛాతీలో నొప్పి వచ్చినపుడు కూడా ఈ సమస్య ఉంటుందన్నారు. గుండె దడ మరియు ఇలాంటివి వచ్చినప్పుడు మనం భయపడకూడదని దైర్యంగా ఉండాలన్నారు.
ప్రతి రోజు కనీసం 6 లీటర్ల నీరు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు యోగ, వాకింగ్ నడక వలన అన్ని అవయవాలు కూడా చాలా మెరుగ్గా పనిచేస్తాయన్నారు. గుండె సంబంధించిన రోగులకు సిగరెట్లు, ఇతరత్ర చెడు అలవాట్ల వలన, ఏమి ఉన్న కానీ ఊబకాయం వలన, రోజు వ్యాయామం చేగోడం వలన, మాంసాహారాలు తగిన మోతాదులో తీసుకోకపోవడం వలన, వాటి వలన అదికంగా కొవ్వు పేరుకొని, ఈ గుండెకు హని కలిగిస్తాయన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్న రోజుల్లో ఎక్కువ గుండె, హార్ట్ ఎటాక్. వలన చిన్న పెద్దా తేడా లేకుండా వస్తున్నాయన్నారు.
మనం రోజు చేసే పనుల అధిక వత్తిడి వలన ఆరోగ్యం గురించి పట్టించుకోకపోవడంతో అనారోగ్యం పాలవుతారు అన్నారు. మనం మన శరీరానికి కొంచెం నిద్ర కూడా చాలా అవసరం అని, వత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. మనము ప్రతిరోజూ మంచినీళ్లు బాగా త్రాగాలని, తగిన వ్యాయామం చేయాలని సలహాలు, సూచనలు చెప్పడం జరిగింది. ఈరోజు వైద్య శిబిరానికి చాలా మంది వచ్చి వారి అనారోగ్య సమస్యలు వైద్యులకు చూపించుకోవడం జరిగింది. ఏమైనా టెస్ట్ ల ద్వారా గుండె సంబంధిత రోగం ఎక్కువ అనిపించిన వారికి కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ కి రెఫెర్ చేయడం జరిగింది. ఈ క్యాంపులో మండల ప్రజలు తమ ఆరోగ్యాలను చూపించుకోవడం, మరియు చాలా మంచి స్పందన రావడం జరిగిందని డాక్టర్.ప్రణయ అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ కుమారుడు ఉ నాయకులు- ఏం.రాజశేఖర్, టైలర్ వెంకటస్వామి, ఆయుర్వేద హాస్పిటల్ అటెండర్ మేకల.రవి, కర్నూలు గౌరీ గోపాల్ హాస్పిటల్ స్టాఫ్ నర్సులు- ప్రియాంక, హరిత, శిరీష, మార్కెటింగ్ మేనేజర్-మురళీమోహన్, పాల్గొన్నారు.

### దువా పిక్ ను విడుదల చేసిన దీపికా, రణవీర్

బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకోన్ రణవీర్ సింగ్ దంపతులు ఎట్టకేలకు తమ కుమార్తె దువా ఫేస్ రివీల్ చేశారు. దీపావళి సందర్భంగా ఫోటోస్ షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి.దీపావళి పండుగ సందర్భంగా ఫేస్ రివీల్ చేయగా దువా సో క్యూట్ అంటూ నెటిజన్లు, పలువురు ప్రముఖులు కామెంట్స్ చేస్తున్నారు.దీపికా రణవీర్ల వివాహం 2018లో జరగ్గా... వీరికి గతేడాది సెప్టెంబర్ 8న దువా జన్మించింది.అప్పటి నుంచి చిన్నారి ఫేస్ రివీల్ కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఓసారి ఎయిర్ పోర్టులో ఓ అభిమాని సీక్రెట్గా ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఆ ఫోటో వైరల్ కాగా దీపికా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా అఫీషియల్గా చిన్నారి ఫేస్ రివీల్ చేశారు.

## నవంబర్ 2న మంథనిలో గోదావరి తీరాన మహా హారతి

### -భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి



మంథని గౌతమేశ్వర స్వామి సన్నిధిలో మంత్రపురి గోదావరి తీరాన గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నవంబర్ 2ఆదివారం సాయంత్రం 6గంటలకు నిర్వహించనున్నామని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు. గురువారం మంథని పట్టణంలోని సిటీకేబుల్ కార్యాలయంలో గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా కార్తీకమాసంలో నిర్వహించే గోదావరి మహా హారతి కార్యక్రమం నవంబర్2నమంత్రపురి గోదావరి తీరాన నిర్వహించుటకు సమావేశంలో నిర్ణయించడం జరిగిందని లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ మహత్తర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. గత 14సంత్సరాలు గా మంత్రపురి గోదావరి తీరాన వైబవంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని ఈ సారి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సమావేశం లో హారతి ఉత్సవ సమితి నాయకులు మాచిడి రాజమౌళి గౌడ్, కొత్త శ్రీనివాస్ గుప్తా,నాంపల్లి రమేష్, రావుల సతీష్, బత్తుల సత్యనారాయణ, నారామల్ల కృష్ణ, ఇసంపెల్లి కొమురయ్య,నరెడ్ల రాజేష్, గుడ్ల గురువేష్,కుమ్మరి మల్లేష్, బొడ్డు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

### -ఎస్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు సతీష్




మంథని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన పై పూర్తి స్థాయిలో దృష్టి నిలపాలంటే బోధనేతర అంశాల నుండి ఉపాధ్యాయులను దూరం చేయాలని అందులో భాగంగా మధ్యాహ్న భోజన పథకం విధుల నుండి ఉపాధ్యాయులను మినహాయింపు చేయాలని ప్రత్యేక ఏజెన్సీల ద్వారా మధ్యాహ్న భోజన పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని ఎస్టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు మేరుగు సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రపాధ్యాయ సంఘం (ఎస్టియు టిఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మంథని పట్టణంలోని పలు పాఠశాలలు, మండలంలోని ఏక్లాస్ పూర్, కన్నాల, గుంజపడుగు పాఠశాలలలో విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పలు సమస్యలు ప్రస్తావిస్తూ మధ్యాహ్న భోజన పథకం అమలు తమకు తలకు మించి భారం అవుతున్నదని, పథకం అమలులో క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు ఉండగా ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ సస్పెన్షన్లు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి ఇట్టి విషయం తీసుకొని వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా మేరుగు సతీష్ మాట్లాడుతూ ఇట్టి విషయంలో ఎస్టియు సంఘం తమ వాణిని ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకువెళ్తుందని అన్నారు. పెండింగ్ బిల్లుల మంజూరుకు హామీ ఇచ్చిన ప్రభుత్వం త్వరగా వాటిని చెల్లించేలా చర్యలు చేపట్టాలని, అక్టోబర్ మాసంలో రెండవ డీఏ ఇస్తాం అని ప్రకటన చేసి ఉన్న నేపథ్యంలో వెంటనే దాన్ని అమలు పరచాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సత్వరం హెల్త్ కార్డ్ ల పైన సరైన నిర్ణయం తీసుకొని అమలు పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మండల శాఖ ప్రధాన కార్యదర్శి ముల్కల్ల రాజశేఖర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బోగె చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు మడ్డి రాము మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేరెళ్ల వాగులో రిస్క్యూ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది గాలింపు..

### వాగులో పడి గల్లంతైన మృతదేహం లభ్యం..!

### 6 గంటలపాటు తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టిన ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా..



నెల్లూరు జిల్లా జలదంకి మండలం ఛామదల గ్రామానికి చెందిన దంపూరు మల్లికార్జున (45) చామదల గ్రామం నుండి బైక్ పై కావలి కి వెళ్లేందుకు తన బైక్ పై నేరెళ్ల వాగు దాటేందుకు కదలడంతో బైక్ అదుపు తప్పింది. దీంతో బైక్ తోపాటు.. మల్లికార్జున కూడ సప్తా పై నుండి వాగులో పడిపోయారు..×
జలదంకి ఎస్సై సయ్యద్ లతీ ఫున్నిసా ఘటన స్థలానికి చేరుకుని తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు.. ఫలితం లేకపోవడంతో రిస్క్యూ టీం ను రప్పించి వారి సహాయంతో పోలీస్ సిబ్బంది కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు..కుటుంబ యజమాని మృతి చెందడంతో భార్య గోవిందమ్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. వీరికి ఒక పాప ఉంది. భర్త సంపాదనతో ఇల్లు గడుస్తున్న తరుణంలో ఇలాంటి ఉపద్రవం వచ్చి పడిందని వారు రోదిస్తుండడం అక్కడ వారిని కలిసి వేసింది..

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య




కామారెడ్డి జిల్లాలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. ఈ నెల 16న గాంధారి శివారులో గుర్తు తెలియని మృతదేహం లభించడంతో పోలీసులు విచారణ చేపట్టారు. మేడ్చల్ మల్కాజ్ గిరికి చెందిన నరేష్ భార్య నవనీత, ఆమె ప్రియుడు ఆంజనేయులు కలిసి నరేష్కు ఫుల్ గా మద్యం తాగించి హత్య చేసి, మృతదేహాన్ని పెట్రోల్ పోసి కాల్చి కాలువలో పడేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. నిందితులను హైదరాబాద్లో అరెస్ట్ చేశారు.

## డ్రగ్స్ నిర్మూలనకు అందరూ సహకరించాలి

### ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు ,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ డ్రగ్స్ ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు, పిల్లలు దివ్యాంగులు ఒ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళలకు, కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే రంగోళీ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ క్లబ్ వద్ద రోడ్డుపై ఏర్పాటుచేసిన ఈ రంగోళీ పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత, విద్యార్థులు జీవితాన్ని అంధకారంలోకి నెట్టుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వినూత్న రీతిలో జిల్లాలో రంగోలి, వాల్ పెయింటింగ్ వంటి కార్యక్రమాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్ ఎం బి ఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన కడప ఆర్ జే డి



చాగలమర్రి కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ సామూయేలు గురువారం నాడు చాగలమర్రి మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, లను ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. విజిట్ లో భాగంగా స్కూల్లలో ఉన్న అసైన్మెంట్ బుక్స్ ఎఫ్ -1,ఎఫ్ -2 లను పరిశీలించి కరెక్షన్ ను వీలైనంత త్వరగా పూర్తిచేసి మార్క్స్ నమోదు చేయాలని ఆదేశించారు.రాబోయే సుమ్మాటివ్ అసెస్మెంట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని వారికి ప్రత్యేక పునరావృత తరగతులు నిర్వహించి ప్రతి విద్యార్థి కూడా మంచి ఫలితాలు సాధించేలా చేయాలని సూచించారు. అలాగే మధ్యాహ్న భోజన కార్యక్రమం ను కూడా పరిశీలించి ఆహారం నాణ్యత, శుభ్రత మరియు వంట ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థులకు సరైన పోషక ఆహారం అందించాలని నాణ్యతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క హాజరు, పాఠ్య ప్రగతి, శుభ్రత మరియు పాఠశాల పర్యావరణం లను ఆయన సమీక్షించారు. ఉపాధ్యాయులు సమయపాలనతో బోధనా కార్యక్రమాలు కొనసాగించాలని విద్యార్థుల లర్నింగ్ ఔట్ కమ్స్ పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల సిబ్బందిని వారు చేసే కృషిని అభినందిస్తూ ఎఫ్ ఏ -1, ఎఫ్ ఏ -2 మరియు ఎస్ ఏ -1 రికార్డులను సక్రమంగా నవీకరించుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజన నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులను ఎస్ ఏ పరీక్షలకు సమర్థంగా సిద్ధం చేయాలని పాఠశాల సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో చాగలమర్రి మండల విద్యాధికారులు అనురాధ, న్యామతుల్లా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్టోబర్ 23, 2025 నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం చేయాలి

### పీహెచ్ సీ శానిటేషన్ వర్కర్ల ఆందోళన

అరకులోయ అల్లూరి జిల్లా అరకులోయ మండలం అరకులోయ సిహెచ్ సి లో పనిచేస్తున్న 39 మంది శానిటేషన్ వర్కర్స్ తమ హక్కులు సాధించుకోవడానికి కార్మికులు చేస్తున్న సమ్మె విజయవంతం కావాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు సంపూర్ణ మద్దతు తెలిసారు కార్మికుల సమ్మె డిమాండ్లు పరిష్కారం చేయడం కోసం కాంట్రాక్ట్ నిర్లక్ష్యం సరైనది కాదు అలాగే 2024 నవంబర్ నెలలో విడుదల చేసిన జీవో ప్రకారం 18600 వేతనాలు చెల్లించాలని కొత్తగా జ్వాయిన్ అయినా శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్ ఇవ్వాలని టెండర్స్ విధానం రద్దు చేయాలని డ్యూటీ షార్ట్ ఇవ్వాలని జాతీయ సెలవులు వర్తింప చేయాలని ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని కార్మికులకు రెస్ట్ రూమ్ కేటాయించాలని అదనపు పనులు చేయించరాదని షిఫ్ట్ డ్యూటీ కేటాయించాలని సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలు పనిచేస్తున్న కార్మికులకు శ్రమను గుర్తించకుండా వెట్టి చాకరి చేయించుకోవడం సరైనది కాదు కార్మికుల సంక్షేమం కార్మికుల హక్కులు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు పేరుతో తమ బాధ్యతనుండి తప్పుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో కార్మికుల సమస్య పరిష్కారం కావడం లేదు రోగులకు సకాలంలో వైద్యం అందడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.,

# గ్రాండ్‌పేరెంట్స్ పాదపూజ

## విలువల పండుగగా మారిన ఆరోగ్య పాఠశాల'

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా.






**అక్టోబర్ 23, 2025 ప్రజాబలం ప్రతినిధి:** ఆదిలాబాద్:-వయోవృద్ధులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, పిల్లలు వారి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. గురువారం ఇచ్చోడ మండలం బోరిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమంలో భాగంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ, వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రాండ్‌పేరెంట్స్ డే" పాదపూజ కార్యక్రమం కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి అమ్మమ్మ, తాతయ్యలకు పాదపూజ చేశారు. పూలు సమర్పించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల యోగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "గ్రాండ్‌పేరెంట్స్ మన కుటుంబాల మూలస్థంభాలని, వారు సృష్టించిన విలువలే నేటి తరానికి మార్గదర్శనం అన్నారు. వయస్సు పెరిగినా వారి అనుభవం, ఆలోచనలు ఎప్పటికీ సమాజానికి దారి చూపిస్తాయని, యువతరం పెద్దల స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. తరతరాల మధ్య బంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు సమాజంలో విలువల పరిరక్షణకు దోహదం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధులు అనుభవజ్ఞులు, వారి సూచనలు, సలహాలు యువతకు మార్గదర్శకమని చెప్పారు. విద్యార్థులు పెద్దలను గౌరవించి, వారి జీవిత అనుభవాలను పాఠాలుగా తీసుకోవాలని సూచించారు.అనంతరం కలెక్టర్, వయోవృద్ధులను, అధికారులను శాలువాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, వృద్ధులతో కలిసి కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

అంతకుముందు పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమం, సేవలు, సమస్యల పరిష్కారం పై హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. వృద్ధుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజం వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి మిల్కా, వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షులు దేవిదాస్ దేశ్ పాండే, ఉపాధ్యక్షులు ఎం గంగాధర్, సెక్రెటరీ రాం కులకర్ణి, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అక్టోబర్ 23, 2025 ప్రజాబలం ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, అధికారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రతి లబ్ధిదారికి కేటాయించిన ఇళ్లను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకూడదని, నిర్దేశిత గడువులోగా ఇళ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మాణంలో చురుకుగా పాల్గొని, అందించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ స్థితిని అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌రమేష్, ఎంపీడీవో సత్యానంద్, ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గో రక్షకులకు మద్దతుగా బిజెపి!!

## చలో డిజిపి కార్యాలయ ముట్టడి విజయవంతం



**హైదరాబాద్ అక్టోబర్ 23 ప్రజాబలం ప్రతినిధి:** గో రక్షకుడు ప్రశాంత్ అలియాస్ సోను సింగ్ పై ఎంఐఎం పార్టీ నాయకుడు ఇబ్రహీం చేసిన దాడిని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు .ఎన్.రామచంద్రరావు %ఁ% డి.గోపాల్ జి ఇతర బిజెపి నాయకులను డిజిపి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతి యుతంగా కార్యక్రమాన్ నిర్వహిస్తున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు .ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిజెపి తెలంగాణ కార్యకర్తలు మరియు గో రక్ష కార్యకర్తలపై వారి అందంతో దాడి చేస్తోందని విమర్శించారు.ఇటువంటి సంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. అలాగే, నిందితులకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# గోమాత రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరం

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

## గోరక్షకులపై దాడులకు నిరసనగా కలెక్టర్‌కు వినతి



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం గోమాత సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గోరక్షకులపై జరుగుతున్న దాడుల విషయంలో చట్టపరమైన చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడ్చల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గో రక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటనకు వ్యతిరేకంగా గోరక్షకులపై జరిగిన దాడికి నిరసనగా గురువారం ఖమ్మం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుమాట్లాడుతూ గోమాత మన సాంప్రదాయానికి జీవన విధానానికి ప్రతీక అని పేర్కొన్నారు గోరక్షకులు సమాజ సేవలో నిమగ్నమై ఉంటే వారిపై జరుగుతున్న దాడులు గో సంస్కృతిని దెబ్బతీసే విధంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం తక్షణమే స్పందించి గోరక్షకుల భద్రతకు చట్ట పరిరక్షణ కల్పించాలి గోరక్షకులపై దాడులు తక్షణమే ఆగాలి అని ఆయన డిమాండ్ చేశారు గోవుల అక్రమ రవాణా హత్యలు వ్యాపారాలు సమాజంలో శాంతి-వ్యవస్థకు ముప్పుగా మారుతున్నాయని అన్నారు ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో తక్షణమే గోసంరక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని గోరక్షకుల భద్రతపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లా పరిధిలో ఉన్న రవాణా మార్గాలు మార్కెట్లపై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి చట్టాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గోశాలల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు పశుసంవర్ధక శాఖ ద్వారా గోశాలలకు మేత నీరు వైద్య సేవలు వంటి ప్రాథమిక సదుపాయాలను తప్పనిసరిగా అందించాలని కోరారు గోమాతను రక్షించడం కేవలం ధార్మిక బాధ్యత కాదు అది మన సంస్కృతీ పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సామాజిక కర్తవ్యం. కాబట్టి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని ఆయన స్పష్టం చేశారు.ఐతే దాడుల సంఘటనలపై పోలీసు అధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని బాధితులకు వైద్య సహాయం రక్షణ ఇవ్వాలని కూడా బీజేపీ నాయకులు కోరారు

బీజేపీ నేతల వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గో సంరక్షణకుసంబంధించిన అంశాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్లు బండారు నరేష్ నున్న రవికుమార్ సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 23( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్,శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి, గడ్డం ప్రసాద్ కుమార్ ,నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సి పి ఏ ) కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం స్టడీ టూర్లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించి గురువారం ఉదయం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా తిరిగి హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకు లు గూడెం రాములు యాదవ్ వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్, మాజీ ఎంపిటిసి సురేష్, మాజీ మర్పల్లి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ప్రభాకర్,రాచన్న, వెంకట్, సలీం ఖాన్, ఇనాయత్, తదితరులు నాయకులు స్వాగతం పలికినట్టు తెలిపారు .



# రాజన్న సన్నిధిలో ఇన్చార్జి కలెక్టర్ పూజలు.

## స్వస్తి వాచకంతో స్వాగతం పలికిన అర్చకులు.

## అద్దాల మంటపంలో ఆశీర్వాదం అందజేత.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం దంపతులకు అందజేశారు.

ఇన్చార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ స్వామి వారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డు ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ తాసిల్దార్ విజయ ప్రకాష్ రావు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొంటాం.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## వట్టెంలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో సుమారు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపుగా రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 240 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్కు రూపాయలు 2389/-, సాధారణ రకానికి 2369/-మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొంటామని పేర్కొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట. ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కోట్ల పైచిలుకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సులు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్యకు 30 లక్షల రూపాయలతో బస్సు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు.

# పార్టీ పరంగా రిజర్వేషన్లు వద్దు, చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కావాలి.

## తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ వేములవాడ పట్టణంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుటకు సంబంధించిన బిల్లులకు కేంద్రం నేటి వరకు ఆమోదం తెలపకపోవడం, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రతికూల తీర్పులు ఇవ్వడంతో, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపడం కోసం నిర్ణయాలు గైకొనబోతున్నట్లుగా వస్తున్న వార్తల నేపథ్యంలో రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య పటేల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు పేర్కొన్నారు.

పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరపటం వద్దని, కేంద్రం మెడలు వంచి చట్టబద్ధ రిజర్వేషన్లు సాధిస్తామని పదే పదే ప్రకటించినందున, ప్రస్తుత పరిస్థితులలో రిజర్వేషన్లపై వెనుకడుగు వేస్తే మోసపూరిత మగునని, చాలా రాష్ట్రాలలో సంవత్సరాల తరబడి స్థానిక సంస్థల ఎన్నికలు జరగలేదని, ఎన్నికలు ఆలస్యమైన సరే రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా 42% రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలని బీసీ వర్గాలు కోరుకుంటున్నాందున, కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య, పొలాస నరేందర్లు కోరారు.

బిజెపి, కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలకు చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు కొనసాగించాలని, కేంద్ర మంత్రులు బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి లు చొరవ తీసుకొని అఖిలపక్షంను రాష్ట్రపతిని ప్రధానిని కల్పించాలని, రిజర్వేషన్ల పెండింగ్ బిల్లుల ఆమోదంపై కృషి చేయాలని, రాహుల్ గాంధీ పార్లమెంటులో బిల్లుల గురించి ప్రశ్నించాలని, పార్లమెంట్ ను స్తంభింపజేసి అఖిలపక్షంతో బీసీ జేఏసీ నేతలతో ఢిల్లీని దిగ్బంధించి రిజర్వేషన్లను సాధించాలని దేవయ్య, నరేందర్లు విజ్ఞప్తి చేశారు. రెండు జాతీయ పార్టీలు పరస్పరం విమర్శలకు తావు లేకుండా, సమిష్టిగా, సమన్వయంతో, సమాలోచనలతో, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి రిజర్వేషన్లను సాధించి బీసీ బిడ్డలకు న్యాయం చేకూర్చాలని కొండా దేవయ్య, పొలాస నరేందర్ లు జాతీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి కనిపించడం లేదా ?

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు రాష్ట్రంలో దాదాపు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలంలో అభివృద్ధికి తిరుగులేదనీ నిరూపించిన నాయకుడు సియం చంద్రబాబు అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలతో కూటమి దూసుకుపోతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వము ఏర్పడినప్పటి నుండి ఎన్టీఆర్ భరోసాను రూ. 4వేలు పెంచి ఇచ్చిందన్నారు.అదే విధంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద అందరి విద్యార్థులకు తల్లికి వందనం పథకం ను వర్తింపజేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ మొదటి విడుత కింద ఎంత మంది రైతులు ఉంటే అంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ డబ్బులు వేయడం జరిగిందన్నారు.అలాగే ఇంటిలో ఉన్న మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు ఉన్న రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రంలో జిల్లాకే పరిమితయితే సీఎం చంద్రబాబు నాయుడు ఏకంగా రాష్ట్ర మొత్తం తిరిగిందుకు మహిళలకు స్త్రీ శక్తి పథకం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయడం జరిగిందనీ, ఆలయాల్లో ధూప నైవేద్యాలు కోసం అర్చకులకు కనీస వేతనము రూ. 15, 000 పెంచడం, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మసీదుల్లో ఇమాములకు 10000, మోసంలకు 5000 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించిన ఘనత సీఎం చంద్రబాబుకి దక్కిందని, . అలాగే అన్న క్యాంటీన్ల అన్న క్యాంటీన్ ద్వారా 5 రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని, నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలను ప్రజలకు అందించాలని యూరియా కొరత రాకుండా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని యూరియా కొరత లేకుండా అలాగే ప్రస్తుత కాలం డ్రోన్లు ఉపయోగం ఉండడంతో రూ. 8లక్షల సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు.రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులు కోరిక మేరకు ఒక డిఏను దీపావళి కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.

# పదోతరగతి విద్యార్థులకు కలెక్టర్ సూచనలు

## మల్కాజిగిరి, ఘట్కేసర్ ల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 23:** నలుగురిలో మాట్లాడాలంటే మీలోని భయాన్ని, బిడియాన్ని వదిలి మీ ఆలోచనలను బయటికి తేవాలంటే మీరు మీ తరగతి గది నుండే నేర్చుకోవాలని, క్లాస్ అయిన తర్వాత టీచర్ చెప్పిన సబ్జెక్టు పై క్లుప్తంగా ఉపన్యాసం ఇవ్వాలని తద్వారా మీలోని స్కిల్స్ మెరుగుపడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పదవ తరగతి విద్యార్థులకు బోధించారు.

కీసర మండలంలోని బోగారంలో నిర్వహిస్తున్న మల్కాజిగిరి, ఘట్కేసర్ ల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ మీ లోని భయాన్ని విడిచి నలుగురిలో మాట్లాడడం నేర్చుకోవాలని అది మీకు భవిష్యత్తులో చాలా ఉపయోగపడుతుందని, సందర్భోచితంగా మీ ఆలోచనలను బయటికి తేవాలని, తద్వారా మీలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రతి క్లాస్ అయిన తరువాత ఆ క్లాస్ లో చెప్పిన సబ్జెక్టు పై స్టూడెంట్ క్లుప్తంగా స్పీచ్ ఇవ్వాలని అందువల్ల మీలోని స్కిల్స్ మెరుగుపడడంతోపాటు విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఆకస్మాత్తుగా ఎవరైన ఉపన్యాసం ఇవ్వమన్నప్పుడు ఆ సంబంధిత సబ్జెక్టు పై మీకున్న అవగాహనతో పరిచయం, బాడి, ముగింపు వంటి అంశాలతో క్లుప్తంగా ముగించాలని విద్యార్థులకు వివరించారు. విద్యార్దులతో ముచ్చటిస్తూ మీకు ఏఏ సబ్జెక్టు కష్టంగా ఉందని అడుగగా, విద్యార్థులు గణితం అని బదులిచ్చారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యకు ఒకే పద్దతిలో పరిష్కారం కాకుండా ప్రత్యామ్నాయంగా కూడా పరిష్కరించే పద్దతిని నేర్చుకోవాలన్నారు అందుకు టీచర్ల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏమేమి కావాలనుకుంటున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకొని, కలెక్టర్ వారికి అవసరమైన సలహాలు సూచనలతో పాటు ఆయారంగాల పై మార్గనిర్దేశం చేసారు. పదవ తరగతి తర్వాత మీ భవిష్యత్తు ప్రణాళికకు అనుగుణమైన సబ్జెక్టులను ఎంచుకొని ఆయారంగాలలో రాణించాలని, పదవ తరగతి బాగా కష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థలకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. కలెక్టర్ అందించిన మార్గనిర్దేశ సూచనలకు విద్యార్థులు ఎంతోగానో ఆనందించి కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డైనింగ్ హాల్, వంట సామాగ్రిని పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అసిస్టెంట్ ప్రిన్సిపల్ పారిజాతాన్ని అడిగి తెలుసుకున్నారు. సిద్దంగా ఉన్న భోజనాన్నిరుచి చూసి, ఉప్పు, కారం తక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులకు ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.



ఈ పర్యటనలో కీసర తహసీల్దారు యాదగిరిరెడ్డి, పాఠశాల సిబ్బంది సృజన, మల్లిక, భారతి, ఆశ్రియ, పార్వతి, పూర్ణిమ, లైబ్రేరియన్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జూబిలీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం జోరు.







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 23 అక్టోబరు 2025** మాగంటి గోపినాథ్ మరణం వల్ల ఏర్పడ్డ ఉప ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున జూబిలీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ ఉపఎన్నికల ప్రచారం జోరు అందుకొన్నదని అట్టి ఎన్నికలలో మణికొండ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో షేక్‌పేట్ డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్, రమేష్ యాదవ్, సన్నీ అజయ్, వెంకట్ రెడ్డి, సంపత్, మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, శివ, తిరుపతి, బిందు, ముషీరాబాద్ నుండి రాజేష్, శ్రీకాంత్, ఆనంద్ లు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారనీ బూత్ నంబర్ 25 లో స్థానిక నాయకులు మల్లికార్జున్, రవికుమార్, నర్సింహ, ఫయాజ్, అంజి, మణికొండ నాయకులు గుట్టమీద నరేందర్, హరి, మాలాద్రి నాయుడు, యాలాల కిరణ్, ఎం. బాబురావులు బూత్ నంబర్ 26 లో స్థానికులు వసంత్, స్వప్న, వాసవి మరియు మణికొండ అధికార ప్రతినిధులు బొమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి, షేక్ ఆరీఫ్ మొహమ్మద్, సుమ ధర్మపురి, దేవి ప్రియా, ప్రభు, జ్యోతి బూత్ నంబర్ 29 లో స్థానికులు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరిలతో పాటు సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి బూత్ నంబర్ 30 లో ఆర్.పరమేశ్వర్, జె.అశోక్ కుమార్, వెంకటయ్య, పి.రవీందర్, ఎస్.మూర్తి, ఎస్.యాదగిరి, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేశారు.

# వేములవాడ రూరల్ పోలీసులచే విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ.

## రూరల్ ఎస్సై వెంకట్రాజం.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై వెంకట్రాజం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రి నీ సందర్శించి వ్యాసరచన నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు డ్రగ్స్, మీ నాన్స్, రూల్ పోలీస్ ఇన్ ప్రివెన్షన్ అండ్ హౌ స్టూడెంట్స్ కెన్ స్టే ఎవే ఫ్రం డ్రగ్స్ అనే అంశంపై వ్యాసరచన నిర్వహించడం జరిగింది ఇందులో మొదటి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నూకలమర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర. సదానందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆందోల్ నియోజకవర్గం లోని రోడ్ల మరమ్మతులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

## రోడ్లు నిర్మాణ మరమ్మత్తుల పనులు శరవేగంగా పూర్తి చేయాలి, గార్లపల్లి - అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి సమీక్ష,



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, (ఆర్ అండ్ బి) శాఖల ఇంజనీరింగ్ అధికారులతో, సంగారెడ్డి లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు, ఈ సమీక్షలో సంగారెడ్డి -మెదక్ జిల్లాలలో విస్తరించి ఉన్న ఆందోల్ నియోజకవర్గం పరిధిలో, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న, రోడ్ల నిర్మాణ పనులు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల పనులు, శరవేగంగా పూర్తి చేయాలని, అధికారులను మంత్రి ఆదేశించారు, అందోల్ నియోజకవర్గంలో, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న, రోడ్ల నిర్మాణ, మరమత్తు పనులు, కొత్తగా నిర్మిస్తున్న అంగన్వాడి భవనాల నిర్మాణ పనులు, వివిధ పాఠశాలల్లో నిర్మిస్తున్న టాయిలెట్స్, బ్లాక్స్,ల నిర్మాణ పనులపై చర్చించారు, నియోజకవర్గంలో చేపట్టిన, మండల కేంద్రాల నుండి, గ్రామాలకు వెళ్లే, కనెక్టింగ్ రోడ్స్ ల పనులు, త్వరగా పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు, అనంతరం సంగారెడ్డి జిల్లా, (ఆర్ అండ్ బి) శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు, ఈ సమీక్షలో గార్లపల్లి - అజ్జమర్రి-బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు, ఈ సమీక్షలో( పి ఆర్ డిప్యూటీ ) ఇంజనీరింగ్ శాఖ అధికారులు, (ఎస్ ఈ) జగదీశ్వర్,( ఈ ఈ) నరసింహులు, (డి వై ఈ ఈ) ప్రభాకర్, (డి వై ఈ ఈ ) కృష్ణ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు,( ఆర్ అండ్ బి ) శాఖ అధికారులు, (ఈ ఈ ) నర్సింలు,( డి ఈ ) రవీందర్, లు పాల్గొన్నారు.




# జోరూగా కల్తికల్లు మనుషుల ప్రాణాలు చెల్లు

## ఆందోల్ నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో కల్తీకల్లు విక్రయాలు

## కల్తీ కల్లు తయారీకి విచ్చలవిడిగా మత్తు పదార్థాల వినియోగం

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అక్రమ సంపాదనే లక్ష్యంగా, అక్రమార్కుల దందా జోరుగా కొనసాగుతోంది, అల్లాదుర్గం మండలంలో జోరుగా కల్తీకల్లు విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి స్వచ్ఛమైన కల్లుకు బదులు, ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ, కృత్రిమ కల్లు తయారు చేస్తున్నారన్న, విమర్శలు వినిపిస్తున్నాయి, ధనార్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు, కల్తీ కల్లు తయారు చేస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగటం ఆడుతున్నారు, గీత కార్మికులకు శిక్షణ లేకుండా, లైసెన్సులు ఇవ్వడం వల్ల, నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతుందని విమర్శలు ఉన్నాయి, అల్లాదుర్గం మండలంలోని, సిల్వర్, కాగితంపల్లి, రాంపూర్, సీతానగర్, ముప్పారం, అల్లాదుర్గం, బహిరాన్ దీబ్బ, తదితర గ్రామాలలో, కల్తీకల్లు విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి, స్వచ్ఛమైన కల్లుకు బదులు, చెట్ల నుండి తీసిన కొద్దిపాటికల్లుతో, ప్రాణాంతకం మైన మత్తు పదార్థాలు కలుపుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ, అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదు, తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప, చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు, ఆల్ఫోజోలం, డైజోపామ్, వంటి రసాయనాలతో, కల్లు తయారు చేయడం వల్ల, ఆ కల్లు తాగిన వాళ్లు మత్తులోకి వెళ్లిపోవడం, తద్వారా అనారోగ్య సమస్యలకు గురి కావడమే కాకుండా, ప్రమాదాలు కూడా జరుగుతున్న సందర్భాలు, అనేకం ఉన్నాయి, మోకాళ్ళ నొప్పులు, బుద్ధి మందగించడం, బీపీ షుగర్ లాంటి వ్యాధులకు గురయ్యే, ఆస్కారం ఉండడమే కాకుండా, మత్తులో ఏం చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి నెలకొంటుంది, కల్తీకల్లుతో ఎన్ని నష్టాలు కష్టాలు జరుగుతున్న, అధికారుల చర్యలు మాత్రం శూన్యమే, కల్లు సేవించే వారికి, పైనుండి డైజోఫామ్, క్లోరోఫామ్లు అధికంగా వేయడంతో, మత్తులో రోడ్డు ప్రమాదాలు, జరుగుతున్న సందర్భాలు అనేకం, ఇంట్లో గొడవలు పడి ఆత్మహత్యలు సైతం జరుగుతున్నాయి, ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు, స్పందించి కల్తీకల్లు పై నిగా పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు......

# లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్






**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 23 :** పోలీస్ సంస్కరణ వారోత్సవాల సందర్భంగా లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై గోపతి సురేష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఆర్ కె పాఠశాల చెందిన విద్యార్థులతో పాటు పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోలీసుల పనితీరు పై ఎస్సై గోపతి సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ తో పాటు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్






**ఇల్లందు ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గంలో పవిత్ర కార్తీకమాసంలో వివాహాది శుభ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి కామేపల్లి మండలం గోవిందరాల బంజర గ్రామానికి చెందిన ఆడెపు బిక్షపతి – నాగమణి దంపతుల కూతురు పుష్పాలంకరణ వేడుకతో పాటు కుమారుడు పంచ కట్టు ఫంక్షన్ మరియు కామేపల్లికి చెందిన షేక్ పాషా – రెహనా దంపతుల కూతురు చి. రిమిష మరియు కుమారుడుచి. యాసిన్ ల హాఖీక వేడుక మరియు ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు కుర్రి లింగయ్య –ఉప్పమ్మ ల మనవరాలు చి. లోహితకు పుష్పాలంకరణ వేడుక మరియు మనవడు చి. మనోజ్ కు పంచ కట్టు వేడుక మరియు గార్ల మండలం బుద్ధారం గ్రామానికి చెందిన భయ్య భరత్ –సరిత దంపతుల కూతురు చి. త్రిదర ఓణీల ఫంక్షన్ మరియు కుమారుడు చి. భాను ప్రకాష్ యాదవ్ పంచ కట్టు వేడుక ల కార్యక్రమాలు

స్థానిక ఫంక్షన్ హాల్స్ గురువారం నాడు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని చిరంజీవు లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ వేడుక సందర్భంగా కొంతమంది యాదవులు గొర్రెల పెంపకం దారుల సమస్యలను ప్రస్తావించగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా యాదవులు పోటీ చేసిన చోట తప్పకుండా యాదవులు వేసి గెలిపించుకోవాలని, తదనంతరం యాదవుల సమస్యలపై మన ఖమ్మం జిల్లా మంత్రివర్యులు ద్వారా రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం ఉందని, పాడి పశువుల లాగా ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు నేత కార్మికులకు గీత కార్మికులకు మత్స్య కార్మికులకు ఇస్తున్న విధంగా ఎక్స గ్రేషియా మంజూరు చేయాలని మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎన్సిడిసి స్కీమును పునరుద్ధరించాలని తదితర యాదవుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరగనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతోటి అచ్చయ్య ముత్తబోయిన రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మీనారాయణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కవిరాజు మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ మంద రాములు బాబు సింగ్ బిచ్చు నరేష్ వెంకట్ రాములు షేక్ సైదాబీ, జిక్కుల అప్పారావు పాటిబండ్ల ప్రసాదు కేశగాని శ్రీను పాపయ్య జల్లి రాములు, మంచాల వెంకన్న రామదాసు నరసింహారావు అర్జున్ మరియు తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి పోలీస్ స్టేషన్ లో ఓపెన్‌హౌస్
## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 23:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలను పురస్కరించుకొని, మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం 'ఓపెన్‌హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మందమర్రి ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా

పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల (ఫిల్టర్ బెడ్ ఏరియా) విద్యార్థినీ–విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసుల విధులను దగ్గర నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివనీతి రాజశేఖర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు, సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా, విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో కీలకంగా మారిన పలు అంశాలపై పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల తీరు, మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఫిర్యాదు చేసేందుకు ఉన్న 1930 నంబరు గురించి వివరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాలపై హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, మహిళల కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్ పనితీరు గురించి వివరించారు. ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా తెలిపారు. ఓపెన్‌హౌస్‌లో భాగంగా, విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా పరిచయం చేశారు. స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది విధులు, బాధితులు ఫిర్యాదు ఇచ్చే విధానం, దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు. పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలైన సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, ముఖ్యంగా డయల్ 100 విధానం గురించి క్లుప్తంగా వివరించి, కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో తెలిపారు. అనంతరం, ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి సీతక్క



**జూబ్లీహిల్స్( ప్రజాబలం ప్రతినిధి ) అక్టోబర్ 23** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా బోరబండ డివిజన్ స్వరాజ్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో మంత్రి సీతక్క ,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ బాబా ఫసియుద్దీన్ ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని మంత్రి సీతక్క గారు మరియు నాయకులు కలిసి గల్లీ గల్లీ..టీ స్టాల్స్.. చిరు వ్యాపారులు.. అన్ని షాపుల యజమానులను.. సామాన్య ప్రజలను కలుస్తూ..విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది..కార్యక్రమం చివర్లో కార్నర్ మీటింగ్ లో నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల సమస్యల కోసం బస్తీ సమస్యల కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు..ఈ ప్రచారం లో రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు బంద్రు శోభా రాణి , మువ్వ విజయ్ బాబు , బాబా ఫసియుద్ధిన్ సతీమణి హబీబా సుల్తానా , డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 :** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు,వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయడంతో పాటు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,ల్యాబ్, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతోపాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకున్నట్లయితే సకాలంలో నిర్మాణ దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 :** రైతు సంక్షేమంలో భాగంగా 2025–26 వానాకాలం సంబంధిత వరి ధాన్యం కొరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025 – 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని,సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నిబంధనలను పాటిస్తూ తేమశాతం,తప్ప, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో 4 ఏజెన్సీల ద్వారా 31 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో147,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 91, మెప్మా పరిధిలో 7,డిసి ఎంఎస్ పరిధిలో 56 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు,నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 2 లక్షల 32 వేల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం రావడం జరుగుతుందని, నవంబర్ మొదటి వారంలో వరి ధాన్యం కోతలు మొదలవుతాయని తెలిపారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లతో ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి



**ఖమ్మం అక్టోబర్ 23 (ప్రజాబలం బ్యూరో)** పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ గారు బేటి అయ్యారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పక్రీయ మొదలుపెట్టారని, త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

## బాధితులకు పరిహారం చెక్కు అందజేత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 23 :** జిల్లాలోని మంచిర్యాల పట్టణ పరిధిలో గల జాఫర్ నగర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులకు పరిహారం చెక్కు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులు చిట్టోజు శరణ్య కు 36 వేల రూపాయల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మంచిర్యాల పట్టణంలోని జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్టోజు శరణ్య విద్యుత్ ప్రమాదంలో తన ఇంటిని కోల్పోయినందున, రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద బాధితులకు 36 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తక్షణ ఆర్థిక సహాయం క్రింద 7 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటును సాధించిన మేస్త్రి కూతురు సౌమ్య

## సన్మానించిన ప్రతిభభారతి స్కూల్ టీచర్లు.





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 23( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా, మర్పల్లి: పేద మధ్య తరగతి తల్లి తండ్రులు, కష్టపడి తమ పిల్లలను చదివించగా వారి ఆశయం మెరకు ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో గర్వకారణమని, సౌమ్యను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువుపై శ్రద్ధ వహించాలని మర్పల్లి ప్రతిభ భారతి పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన సక్కుబాయి అర్జున్ దంపతుల మొదటి సంతానం అయిన సౌమ్య,నర్సీరీ నుండి 5వ తరగతి వరకు స్థానిక ప్రతిభ భారతి పాఠశాలలో విద్యనభ్యసించి ఆ తర్వాత రెసిడెన్షియల్లో చదువుకుని 2025 -26 గాను నీట్ లో ర్యాంకు ను సాధించి వికారాబాద్ ప్రభూత్వ మెడికల్ కళాశాలలో ఏంబిబియస్ సీటు సాధించడం తో పాఠశాల సిబ్బంది సౌమ్య నీ శాలువతో సన్మానం చేశారు. తమ పాఠ శాల విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించడం పై వారు ప్రశంశించారు, అనంతరం పాఠశా ల డైరక్టర్ కె.మల్లేశ్ కుమార్, మాట్లాడుతూపిల్లలు త మ తల్లింద్రుల ఆశయసాధనలో ముందుకు పోతు చెడు లక్షణాలను విడనాడి చదు వు పై శ్రద్ధ కనబర్చాలనీ అప్పుడే జి బితంలో ముందుకు రాణిస్తారని సూచించా రు, నేడు స్మార్ట్ ఫోన్లు విద్యార్థుల పట్ల కొంత హానీ చేస్తుందన న్నారు. జీవితంలో పైకి రావాలంటే చదువుకు పేదరికం అడ్డు కాదనీ కటిక పేదరికంలో ఉన్న అర్జున్, సక్కుబాయిలు తన కూతురు చదువు విషయంలో ఎన్నడు రాజీ పడక తమ కష్టాలను ఓర్చి తమ పాప చదువుకు డబ్బులు పెట్టారనీ వారి కష్టానికి సౌమ్య ఇచ్చిన ప్రతి ఫలం ఎంతో గొప్పదనీ వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో సలహాదారు కె. సుధాకర్ రెడ్డి, టీచర్లు నాగలింగం,మంజుల,శకుంతల,జ్యోతి,గీత,శారద, భాగ్యశ్రీ, శ్రీనివాస్ ప్రతిభ భారతి టీచర్లు సన్మానంలో తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ను అభినందించిన మాజీ సీఎం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 23( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే వికారాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జూబ్లీహిల్స్ ప్రచారంలో అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని ప్రచార కార్యక్రమంలో ముందుండి అందరిని నడిపిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ను మాజీ సీఎం ప్రత్యేక సమావేశం తర్వాత వారిని పిలిచిఅభినందించారు జూబ్లీహిల్స్ లో మనమే గెలుస్తున్నాం వికారాబాద్ లో కూడా రాబోయే ఎన్నికల్లో తప్పకుండా నీవే గెలుస్తావని కెసిఆర్ మెతుకు ఆనంద్ భుజం తట్టి చిరునవ్వు నవ్వుతూ అభినందించారని తెలిపారు

## హై స్కూల్, జూనియర్ కళాశాల లోపెండింగ్ పనులకు

## నిధులు మంజూరు చేయండి

**హై స్కూల్, జూనియర్ కళాశాల లోపెండింగ్ పనుల కోసం మొత్తం 1 కోటి 30 లక్షల రూపాయల కోసం కలెక్టర్ కు నిర్మల, జగ్గారెడ్డివినతి పత్రం**

**ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను పరిశీలించి సమీక్ష చేసిన నిర్మల, జగ్గారెడ్డి**



**సంగా రెడ్డి అక్టోబర్ 23 ప్రజాబలం ప్రతినిధి:** హై స్కూల్, జూనియర్ కళాశాల లోపెండింగ్ పనుల కోసం మొత్తం 1 కోటి 30 లక్షల రూపాయల కోసం కలెక్టర్ కు నిర్మల, జగ్గారెడ్డివినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను పరిశీలించి నిర్మల, జగ్గారెడ్డి లు సమీక్ష చేసారు. హై స్కూల్ , కళాశాల మధ్య కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 లక్షలు...కలశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 50 లక్షలు.. హై స్కూల్, కలశాల గ్రౌండ్ లో గ్రావెల్ కోసం 20 లక్షలు... హై స్కూల్ లో కొత్తగా నిర్మించిన బిల్డింగ్ పెయింటింగ్ కోసం 10 లక్షలు.. మంజూరు చియాలని కోరారు.... ఆరు నెలల కిందట బాయ్స్ హై స్కూల్, జూనియర్ కళాశాల ను వేరు చేస్తూ ప్రహారీ గోడ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది.... ఎందుకు ఇప్పటివరకు పూర్తి కాలేదు.... బడ్జెట్ లేకపోవడం తో పనులు జరగలేదు అని సమాధానమిచ్చి న అధికారులు... ప్రహారీ గోడ, గేట్ నిర్మాణం , ఇతర పనుల కోసం 50 లక్ష లు ఖర్చు అవుతుందని తెలిపిన అధికారులు... 50 లక్షల నిధుల కోసం కలెక్టర్ కు టీజీఐఐసి చైర్ పర్సన్ లెటర్ హెడ్ పై వినతి పత్రం ఇవ్వాలని సూచించారు.జూనియర్ కళాశాల లో సెకండ్ ఫ్లోర్ లో అదనపు తరగతి గదుల ఏర్పాటు, సేఫ్టీ వాల్ లు, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి నీ కోరిన ప్రిన్సిపాల్.... అదనపు తరగతి గదులు, సేఫ్టీ వాల్, గ్రిల్స్ కోసం మరో 50 లక్షల నిధుల కు కలెక్టర్ కు లేఖ ఇవ్వాలని సూచించిన జగ్గారెడ్డి.... జూనియర్ కళాశాల లో నిరుపయోగంగా శిథిలావస్థ లో ఉన్న భవనాలను కూల్చి వేసేందుకు కలెక్టర్ కు సమాచారం అందించాలని అన్నారు. కూల్చివేత లకు సంబంధించి ప్రొసీజర్ త్వరగా పూర్తి చేసి కూల్చివేత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి...జూనియర్ కళాశాల, హై స్కూల్ గ్రౌండ్ , ప్లే గ్రౌండ్ లో వర్షం పడితే నీళ్ళు నిలుస్తున్నాయని జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు.... గ్రావెల్ కోసం 20 లక్షల రూపాయ లు ఖర్చు అవుతుందని, అందుకోసం కలెక్టర్ కు వినతి పత్రం అందించా లని సూచించారు. బాయ్స్ హై స్కూల్ లో మన ఊరు మన బడి కింద నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ కు కలర్ లు వేయాలని జగ్గారెడ్డి కి తెలిపిన ఉపాధ్యాయులు.... పెయింటింగ్ కోసం 10 లక్షల రూపాయల నిధుల కోసం లేఖ ఇవ్వాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర

## పొందాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 :** రైతు సంక్షేమంలో భాగంగా 2025-26 వానాకాలం సంబంధిత వరి ధాన్యం కొరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025 - 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.రైతులు నిబంధనలను పాటిస్తూ తేమశాతం,తప్ప, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో 4 ఏజెన్సీల ద్వారా 301 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో 147, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 91, మెప్మా పరిధిలో 7,డిసి ఎంఎస్ పరిధిలో 56 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో దాదాపు 2 లక్షల 32 వేల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం రావడం జరుగుతుందని, నవంబర్ మొదటి వారంలో వరి ధాన్యం కోతలు మొదలవుతాయని తెలిపారు.ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లతో ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జయ విలాసిని రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో

## రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జైపాల్

## రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు ఎత్తరి అంత్తయ్య



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం జై విలాషిని అధినేత కుంచపు రాంబాబు అధ్యక్షతన పత్రిక సమావేశం జరిగినది ఈ సమావేశంలో ముఖ్య అతిథి అయిన రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్ మాట్లాడుతూ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఖమ్మంలో వడ్డెర సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగినది 33 జిల్లాలలో వడ్డెర సంఘం లక్ష్యసాధన మరియు హక్కుల కొరకై ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో భారీ బహిరంగ సభలో నిర్వహించాలని చెప్పినారు అట్లాగే



ఖమ్మం ట్యాంక్ బండ్ పైన ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరినారు మరియు జంట నగరాలైన హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై వడ్డే ఓపన్న బర్త్డే రోజైన జనవరి 11 2026 నాడు ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ సుముఖంగా ఉందని చెప్పినారు మరియు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం గన్నుదెబ్బ అధ్యక్షులు ఇతర అంతయ్య పాల్గొని వడ్డెర్లందరూ ఐకమత్యంగా ఉండి కాంట్రాక్టులు మైనింగ్ పనులు వడ్డెర్లకు 15 పర్సెంట్ ఇవ్వాలని కోరినారు ఈ సమావేశంలో జయ విలాసిని అధినేత శ్రీ కుంచపు రాంబాబు గారితో పాటు వడ్డెర సంఘం నాయకులు కొంచెం వెంకటేశ్వర్లు మరియు దేవుళ్ళ వీరబాబు వేముల వెంకటప్రసాద్ కుమార్ రాము నరసయ్య వీరభద్రం వెంకన్న గాంధీ టీవీ రాజు శ్రీను తదితరులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు

## ప్రథమ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలి

## వడ్డెరుల హక్కుల సాధనకై భారీ బహిరంగ సభలు జరపాలి

## రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపిటి జయపాల్ ఎత్తారి అత్తయ్య



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 23 (ప్రజాబలం)** ఖమ్మం వడ్డెర సంఘం లక్ష సాధనకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం ఖమ్మం బైపాస్ రోడ్ శ్రీ జయ విలాసిని రియల్ ఎస్టేట్ ఆఫీస్ కి రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరిపిటి జయపాల్ ఎత్తారి అంతయ్య రావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరుల హక్కుల సాధనకై భారీ బహిరంగ సభలు జరపాలని అలాగే ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో ప్రథమ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం నాయకులకు విజ్ఞప్తి చేశారు వడ్డెర్లందరూ ఐకమత్యంగా ఉండి కాంట్రాక్టులు మైనింగ్ పనులు వడ్డెర్లకు 15 పర్సెంట్ ఇవ్వాలని వడ్డెర సంఘం మైనింగ్ కాంట్రాక్ట్ నాయకులు రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జంపిటి జయపాల్ ను కోరారు ఈ కార్యక్రమం లో జె వి డి చైర్మన్ అధినేత కుంచపు రాంబాబు రాష్ట్ర వడ్డెర సంఘం గన్నుదెబ్బ అధ్యక్షులు ఎత్తరి అంతయ్య వడ్డెర సంఘం జిల్లా నాయకులు కుంచపు వెంకటేశ్వర్లు దేవళ్ళ వీరబాబు వేరుపుల వెంకట్ ప్రసాద్ కుమార్ రాము నరసయ్య వీరభద్రం వెంకన్న గాంధీ టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com